VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత ఐదు సంవత్సరాల నుండి నిరంతరాయంగా వెలువడుతున్న
'విభారె' తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లోని అన్ని జిల్లా కేంద్రాలో
బ్యూరోలు మరియు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గ మరియు
మండలాల వారీగా విలేఖరులు కావలెను
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
8143193697, 9440232308

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి
అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 08-04-2023 సంపుటి : 04 సంచిక : 193 పేజీలు : 4 వెల : రూ 3-00

## ఏపీలో మళ్లీ సైకో పాలన వస్తే.. ప్రజలు వలసపోవాల్సిందే: నందమూరి బాలకృష్ణ





శింగనమల: వైకాపా పాలనలో ఏపీ సర్వనాశనమైందని తెదేపా ఎమ్మెల్యే, ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ విమర్శించారు. అభివృద్ధి శూన్యం, దోపిడీ ఘనం అన్నట్లుగా పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లా శింగనమలలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్రలో బాలయ్య పాల్గొన్నారు. మార్తాడులోని క్యాంప్ సైట్ నుంచి లోకేశ్‌తో కలిసి ఆయన ముందుకు సాగారు. అంతకుముందు బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. లోకేశ్ పాదయాత్ర యువతరానికి స్ఫూర్తి అన్నారు. గతంలో యువత కోసం తెదేపా ఏం చేసిందో ఆయన చెబుతున్నారని.. సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న లోకేశ్‌కు అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు."జగన్ సీఎం అయ్యాక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యం. పరిశ్రమలు రాలేదు.. ఉపాధి కల్పన జరగలేదు. రాష్ట్రమంతటా ల్యాండ్, శాండ్ మాఫియా రెచ్చిపోతోంది. ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ కేసులతో వేధిస్తున్నారు. రాష్ట్రంలో పేదవాళ్లు బతికే పరిస్థితి లేదు. చెత్తపైనా పన్ను వేసే దౌర్భాగ్య పరిస్థితి ఏపీలో ఉంది. రాష్ట్రంలో మళ్లీ సైకో పాలన వస్తే ఏపీ ప్రజలు మరోచోటికి వలసపోవాల్సి వస్తుంది. అప్పుడు రాష్ట్రం మరో శ్రీలంక అవుతుంది. వైకాపా ఎమ్మెల్యేల్లో అసంతృప్తి ఉంది. చాలా మంది మా పార్టీతో టచ్‌లో ఉన్నారు. తెదేపాలో చేరి ప్రజాసేవ చేద్దామని అనుకుంటున్నారు. ముఖ్యమంత్రికి పబ్‌జీ ఆడుకోవడం తప్ప ఏమీ తెలియదు. వైకాపా ఓటమి అంచుల్లో ఉందని జగన్‌కూ తెలుసు. వైకాపా అరాచకాలను ఎదిరించేందుక ప్రజలంతా ముందుకు రావాలి. తెదేపా పాలన మళ్లీ వస్తుంది.. అందరి సమస్యలు పరిష్కరిస్తుంది" అని బాలయ్య అన్నారు.

## రాష్ట్రంలో చెత్త ప్రభుత్వం నడుస్తోంది



లక్షల కోట్లు అప్పులు చేసినా అభివృద్ధి శూన్యం
డ్రగ్, ల్యాండ్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయి
వైసిపి అధికారంలోకి వచ్చాక వ్యవస్థలన్నీ నాశనం
ఆలోచించి ఓటేయకపోతే నెత్తిన కూర్చోవడం ఖాయం
వైసిపిని సాగనంపకపోతే మనలను సాగనంపుతారు
లోకేశ్ పాదయాత్రలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ
గంజాయికి వ్యతిరేకంగా ప్లకార్డులతో మామా అల్లుళ్ల ప్రదర్శన
శింగనమలలో కొనసాగిన లోకేశ్ పాదయాత్ర

అనంతపురం,ఏప్రిల్7 రాష్ట్రంలో చెత్త ప్రభుత్వం అధికార ంలో ఉందని వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాల కృష్ణ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. చెత్తపైనా పన్ను వేస్తున్న చెత్త ప్రభుత్వం అని మండిపడ్డారు. లక్షల కోట్ల అప్పులు చేసినా.. ఆ నిధులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయ లేదన్నారు. ఏపీలో డ్రగ్ , ల్యాండ్ మాపియాలు పెరిగిపోయాయని ఆయన మండిపడ్డారు. జనంపై వైసీపీ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపించిన బాలకృష్ణ.. రాష్ట్ర ప్రభుత్వానిది సైకో మనస్థత్వం గా ఉందని వ్యాఖ్యానించారు. తాను సైకాలజీ చదవకపోయినా.. తనకు మించిన సైక్రియాట్రిస్ట్ లేరన్నారు. వైసీపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలు నాశనం అయ్యాయని బాలకృష్ణ ఆరోపిం చారు. పెద్దసంఖ్యలో సలహాదారు లను పెట్టుకున్నా.. వాళ్ల సలహాలను వినే పరిస్థితిలో సీఎం జగన్ లేర న్నారు. అనంతపురం జిల్లా శింగన మల నియోజకవర్గం పరిధిలో నారా లోకేష్ యువగళం పాదయాత్రలో బాలయ్య పాల్గొన్నారు. టీడీపీ నేతల తోపాటు పాదయాత్రలో కలిసి నడి చారు. లోకేష్ యువగళంలో స్పెషల్ ఎట్రాక్షన్‌గా బాలకృష్ణ మారారు. మామ అల్లుడు ఇద్దరూ కలిసి ప్రభు త్వంపై విమర్శలు సంధించారు. అయితే అది మాటల్లో కాకుండా ప్లకార్డుల రూపంలో ప్రదర్శించారు. పాదయాత్రకు తరలివచ్చిన విద్యా ర్థులతో కలిసి లోకేష్, బాలకృష్ణలు.. ప్లకార్డులు చేతబట్టారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడ్డా ..లింక్ ఆంధ్రప్రదేశ్‌లో ఉంటుంది.. ప్రతీ గంజాయి కేసులో వైసీపీ నేత లింకు దొరుకుతుందన్న ప్లకార్డుల్ని ప్రదర్శించారు. అనంతరం అల్లుడితో కలిసి మామ పాదయాత్ర కొనసా గించారు. గంజాయి వద్దు బ్రో అం టూ రాసి ఉన్న క్యాప్, టీ షర్టులను లోకేశ్, బాలకృష్ణ పాదయాత్రలో ధరించి యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి అంటూ మెసేజ్ ఇస్తున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లా డుతూ..గంజాయి ఏపీకి కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. గత 63 రోజు లుగా డ్రగ్స్ సంస్కృతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నా. సీఎం జగన్ పాలనలో ఏపీ గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారింది. ఆఖరికి తిరుమలని కూడా వైసీపీ గంజాయి మాఫియా వదలడం లేదు. చివరకు తిరుమలలో కూడా గంజాయి అమ్ముతున్నారు అంటే ఎంత దారుణ మైన పరిస్థితి ఉందో అర్థం చేసుకో వచ్చు. గంజాయి వలన యువత భవిష్యత్తు నాశనం అవుతుంది. తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. టీడీపీ హయాంలో రూ. 40వేల కోట్లు విలువ చేసే గంజాయిని తగలబెడితే ఇప్పు డు ఏకంగా వైసీపీ నాయకులు గం జాయి పంట వేస్తున్నారు. పాదయా త్రలో ఉండగా చంద్రగిరిలో ఒక తల్లి వచ్చి తన కుమార్తె గంజాయికి బానిస అయ్యిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఆ తల్లి చెప్పిన మాటలు నన్ను కలచివేశాయి. అందుకే గం జాయికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చెయ్యాలని నిర్ణయం తీసుకున్నాం. టీడీపీ హయాంలో పెట్టిన డీఎడిక్షన్ సెంటర్లు కూడా వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. యువత అంతా డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలి అని పిలుపు ఇస్తున్నా.. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే వైసీపీ గంజాయి మాఫియాపై చర్యలు తీసుకుంటాం. గం జాయి వద్దు బ్రో.. యువత గంజా యికి దూరంగా ఉండాలి అంటూ లోకేష్ పిలుపునిచ్చారు. అంతకు ముందు హిందూపురం నుంచి భారీ కాన్వాయ్‌తో గార్లదిన్నె మండలం మర్తాడు శివారు క్యాంప్ సైట్‌కు బాలకృష్ణ చేరుకున్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. దీనికి ముందు బాలయ్య మీడియాతో మాట్లాడుతూ.. మీకోసం.. మీ నాయకుడిని మీరే ఎన్నుకోవాలన్నారు. అసలు ముఖ్య మంత్రికి మెగా బైట్‌కు గిగాబైట్‌కు తేడా తెలుసా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణా మాలపై టీడీపీయే కాదు. ప్రతి ఒక్కరూ విజృంభించాలన్నారు.

## బీజేపీ గూటికి మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి

న్యూ ఢిల్లీ ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి, ఆ పార్టీ ముఖ్యనేతలు అరుణ్ సింగ్, లక్ష్మణ్ సమక్షంలో శుక్రవారం ఆయన కాషాయ కండువా వేసుకున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీలో చేరి కొత్త ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నారని, దీంతో ఏపీలో తమ పార్టీ బలోపేతం అవుతుందని ప్రహ్లాద్ జోషి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కిరణ్ కుమార్ రెడ్డి వివిధ పదవులు చేపట్టారు. 2010 నవంబర్ 25 నుంచి 2014 మార్చి 1 వరకు సీఎంగా ఆయన పనిచేశారు. అంతకుముందు శాసనసభ స్పీకర్గా, ప్రభుత్వ చీఫ్ విప్గా బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర విభజన అనంతరం జై సమైక్యాంధ్ర పార్టీని స్థాపించారు. 2014 ఎన్నికల్లో అదే పార్టీ తరఫున ఆయన బరిలో నిలిచారు. ఆ ఎన్నికల్లో కిరణ్ కుమార్ రెడ్డి పార్టీ ఘోర ఓటమిని చవిచూసింది. ఆ తర్వాత కొద్దికాలం రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన తిరిగి కాంగ్రెస్లో చేరారు. కొద్దిరోజుల క్రితం కాంగ్రెస్కు రాజీనామా చేసిన కిరణ్ కుమార్ రెడ్డి ఇప్పుడు బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీలో చేరారు. ఢిల్లీలో శుక్రవారం కీలక నేతల సమక్షంలో ఆయన కాషాయం కండువా కప్పుకున్నారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో పాటు పలువురు జాతీయ నేతలు, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ తదితరులు కిరణ్కుమార్రెడ్డిని అధికారికంగా బీజేపీలోకి ఆహ్వానించారు. కొద్దిరోజుల క్రితమే ఆయన కాంగ్రెస్కు అధికారికంగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. బీజేపీ అధిష్టానం నుంచి కీలక బాధ్యతల హామీతోనే ఆయన పార్టీలో చేరేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. గతంలో ఉమ్మడి ఏపీలో అయన నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. వైఎస్సార్ హయంలో కాంగ్రెస్ ప్రభుత్వ చీఫ్ విప్గా, అసెంబ్లీ స్పీకర్గానూ ఆయన పని చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కి 16వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు(2010 నుంచి 2014 వరకు). విభజన బిల్లుకు వ్యతిరేకిస్తూ ఆయన తన పదవికి రాజీనామా చేసి ఆపై ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొన్నాళ్లు కొనసాగారు. ఆ సమయంలో కాంగ్రెస్కు రాజీనామా చేసి జై సమైక్యాంధ్ర పేరుతో సొంత పార్టీ పెట్టి అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లారు. ఆ ఎన్నికల్లో దారుణంగా ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత పార్టీని రద్దు చేస్తూ 2018లో తిరిగి కాంగ్రెస్లో చేరారాయన. అయనకు తెలంగాణ బీజేపీ తరపున కీలక బాధ్యతలు అప్పజెప్తారనే ఆసక్తికరమైన ప్రచారం నడుస్తోంది.



## గుడివాడలో టీడీపీ అధినేత చంద్రబాబు



విజయవాడ, ఏప్రిల్ 7, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు.. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ఓ వైపు జోనల్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఉత్తరాంధ్ర జోనల్ సమావేశాలు.. విశాఖపట్నం వేదికగా జరుగుతున్నాయి. ఎన్నికల వేళ.. పార్టీ శ్రేణులకు ఆయన కీలక దిశా నిర్దేశం చేస్తున్నారు. అలాగే ఏప్రిల్ 11న చంద్రబాబు.. రాజధాని అమరావతిలో పర్యటించనున్నారు. అనంతరం అంటే 12వ తేదీన ఆయన ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో పర్యటించనున్నారు. ఆ క్రమంలో 13వ తేదీన గుడివాడలో జరిగే భారీ బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొనున్నారు. అనంతరం ఎన్టీఆర్ జన్మ స్థలం నిమ్మకురు చేరుకుని.. ఆ రాత్రి ఆయన అక్కడే బస చేయనున్నారు. అ మరునాడు అంటే 14న మచిలీపట్నంలో జోనల్ సమావేశం జరగనుంది. ఆ సమావేశంలో కీలక నేతలతో ఆయన భేటీ కానున్నారు. కొడాలి నాని ఇలాకా అంటే.. గుడివాడలో చంద్రబాబు అధ్యక్షతన జరగనున్న భారీ బహిరంగ సభపైనే అందరూ దృష్టి సారించారు. తెలుగుదేశం పార్టీ ద్వారా కొడాలి నాని.. రాజకీయ అరంగేట్రం చేసి... ఆ తర్వాత జగన్ పార్టీలోకి జంప్ కొట్టి.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు నారా లోకేశ్‌ల లక్ష్యంగా విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. అయితే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. కొడాలి నాని ఆరోపణలు శృతిమించాయి. దీంతో అతడి వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గుడివాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు చంద్రబాబు ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. అదీకాక.. 2019 ఎన్నికల తర్వాత గుడివాడలో చంద్రబాబు పాల్గొంటున్న తొలి సభ ఇదే కావడంతో.. ఈ సభపై అందరి ఫోకస్ పడింది. మరోవైపు గతంలో గుడివాడలో మినీ మహానాడు జరుగుతుందని అంతా భావించినా.. ఎందుకో అది కార్యరూపం దాల్చలేదు. ఇక ఇప్పుడు చంద్రబాబు గుడివాడలో భారీ బహిరంగ సభలో పాల్గొనడమే కాకుండా ఇదే సభ వేదికపై నుంచి గుడివాడ అసెంబ్లీ అభ్యర్థిని చంద్రబాబు ప్రకటించే అవకాశం ఉందన్న చర్చ తెలుగుదేశంలో జోరుగా సాగుతోంది. దీంతో ఈ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం టికెట్ ఆశావహులు రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల రాము వర్గీయులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, బాదుడే బాదుడు కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. నారా లోకేశ్ పాదయాత్ర యువగళం పేరుతో దూసుకుపోతోంది. నారా లోకేశ్.. తన పాదయాత్రలో వివిధ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థుల పేర్లను సైతం ప్రకటిస్తు ముందుకు సాగుతోన్నారు. అలాగే ఉత్తరాంధ్ర, తూర్పు, పశ్చిమ రాయలసీమలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం తెలుగుదేశం అభ్యర్థులు విజయ దుందుభి మోగించారు. అదే విధంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బరిలో దింపిన అభ్యర్థి పంచుమర్తి అనురాధ సునాయాసంగా గెలుపొందారు. దీంతో జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత.. ఇటు సైకిల్ పార్టీపై ప్రజల్లో ఆదరణ ఉందని పక్కాగా స్పష్టమైంది. ఇటువంటి పరిస్థితుల్లో మరికొద్దిగా కష్టపడితే.. కొడాలి నాని కంచుకోటను బద్దలు కొట్టడం ఖాయమన్న భావన తెలుగుదేశంలో బలంగా వ్యక్తమౌతోంది.

## మళ్లీ ఆందోళనకరంగా కరోనా వ్యాప్తి

### ఒక్కరోజులోనే 14మంది మృత్యువాత



న్యూఢిల్లీ,ఏప్రిల్7(ఆర్ఎన్ఎ): భారత్‌లో గత కొన్ని రోజులుగా కరోనా వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది. రోజూవారీ కేసుల్లో భారీ పెరుగుదల కనిపిస్తోంది. తాజాగా 6 వేలకు పైనే కొత్త కేసులు నమోదయ్యాయి. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడిం చిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయం వరకు 1,78,533 మందికి కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు చేయగా.. ఏకంగా 6,050 కేసులు బయటపడ్డాయి. ఇది నిన్నటితో పోలిస్తే 13 శాతం ఎక్కువ. గురు వారం దేశంలో 5,335 కేసులు వెలుగు చూసిన విషయం తెలిసిందే. ఇలా దేశంలో రోజురోజుకూ కరోనా కేసులు మరింతగా పెరిగి పోతు న్నాయి. గత 24 గంటల్లోనే 6,050 కొవిడ్ కేసులు నమోదయ్యాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడిం చింది. ఈ కేసులు నిన్నటితో పోలిస్తే 13 శాతం పెరిగాయని తెలిపింది. కరోనా కారణంగా దేశంలో ఒక్కరోజులోనే 14 మంది మరణించారు. దీంతో కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య 28,303కు చేరుకోగా.. కొవిడ్ తో చనిపోయిన వారి సంఖ్య 5,30,943 కు చేరుకుంది. ఇప్పటివరకు కరోనా బారిన పడి, డిశ్చార్జ్ అయిన వారి సంఖ్య 4,41,85,858గా చేరుకుందని ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవ్య వెల్లడించారు.

## కాకినాడలో బీజేపీ అవిర్భావ దినోత్సవం

కాకినాడ ఎన్నికల్లో కేంద్రంలోను, రాష్ట్రంలోను బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీశ్రేణులు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణరాజు, మేధా వుల విభాగం రాష్ట్ర కన్వీనర్ డా? ముత్తా నవీన్ లు పిలుపునిచ్చారు. కాకినాడ బోట్ క్లబ్ వద్దగల కృషి భవన్ లో కాకినాడ రూరల్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రూరల్ నియోజకవర్గం కన్వీనర్ రాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణరాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్, మేధావుల విభాగం రాష్ట్ర కన్వీనర్ డా? ముత్తా నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల వెంకటేశ్వరరావులు అతిథులు గా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తొలుత దేశ ప్రధాని నరేంద్రమోడీ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశ్యించి ప్రసంగించారు.

# సంపాదకీయం

శనివారం 08-04-2023

## రైతు ఘోష పట్టేదెన్నడూ...

దేశంలో వ్యవసాయదారుల వ్యధలు ఎవరికి పడుతున్నట్టు లేదు.పంట ఉత్పత్తికి ఎకరాకు వేలాది రూపాయలు ఖర్చు పెట్టిన తర్వాత ఆ పంట మొత్తాన్ని నాశనం చేయడమనేది రైతుల జీవితాలను దారుణంగా దెబ్బతీస్తుంది. 'పొలం నుంచి వైఫల్యం వరకు' అనే ఈ పునరావృత రైతు గాథ దేశంలో ప్రతిచోటా కనిపిస్తున్నదే. ఈ సంవత్సరం క్వింటాల్ బంగాళా దుంపల ధర రూ. 500లకు పడిపోయి నప్పుడు (గత సంవత్సరం రూ. 1,200లు సగటు ధర పలికింది) ఒక రైతు మీడియాతో ఏం చెప్పాడంటే... "క్వింటాల్ బంగాళా దుంపలను 900 నుంచి 1000 రూపాయల ధరకు తక్కువ అస్సలు అమ్మలేము.ఎందుకంటే ఈ రేటు వద్ద అయితేనే దిగుబడి ఖర్చులు రావడమే కాకుండా కాస్త లాభం కళ్ల చూడగలం" అని. అయితే ఇప్పుడు బంగాళాదుంపల ధర ఏమాత్రం పెరిగే సూచనలు కనిపించకపోవడంతో రానున్న కాలంలో బంగాళా దుంపల ఉత్పత్తిదారులు గడ్డు కాలాన్నే ఎదుర్కోనున్నారు.పంజాబ్‌లోనే కాదు, బెంగాల్, బిహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలో కూడా బంగాళాదుంపల ధర ఘోరంగా పతనం కానుంది. క్యాలిఫ్లవర్, క్యాబేజి, టమోటా ధరలు కూడా పడిపోయాయి. కేజీకి 3 రూపాయల ధర కూడా పలకదని గుర్తించక ముందే పంజాబ్‌లో రైతులు తమ పంటను ఇప్పటికే ధ్వంసం చేయడం ప్రారంభించారు. మార్కెట్ ధర కిలో టమోటాకు 2 రూపాయలు పలుకుతున్నప్పుడు టమోటాలను బుట్టల్లో సర్దడం, వాటిని రవాణా చేయడం వంటివాటికి అదనపు ఖర్చు పెట్టాలని తానను కోవడం లేదునెల రోజుల క్రితం వెల్లుల్లి రైతులు తమ పంట మొత్తాన్ని స్థానిక నదుల్లో కలిపేశారన్న వార్తలు మీడియాలో రాజ్యమేలాయి. తర్వాత ఉల్లి పాయల సాగుదార్ల వ్యధలకు సంబంధించిన వార్తలు కూడా బయటికి వచ్చాయి. మరో మాటలో చెప్పాలంటే, దేశంలో ఈ పరిస్థితి రోజువారీ కార్యక్రమంలా సాగుతోంది. కొన్ని సంవత్సరాలుగా, పొలం నుంచి వైఫల్యానికి సంబంధించిన గాథ మరింతగా విస్తృతమవుతూ వచ్చింది.పొలంలో రైతు చిందిస్తున్న రక్తం మీడియాలో పేజీలకు మాత్రమే పరిమితమవుతోంది. స్టాక్ మార్కెట్‌లో రక్త పాతాన్ని దేశం చూస్తున్నప్పుడు కలుగుతున్నటువంటి తీవ్ర స్పందన రైతుల వ్యధల పట్ల కలగడం లేదు. మార్కెట్‌లో జోక్యం చేసుకునే వ్యవస్థ (ఎమ్ఐఎస్)ను మరింతగా బలోపేతం చేయడంలో ఎలాంటి ప్రయో జనాన్నీ మన ఆర్థిక మంత్రి చూడడం లేదు! సమృద్ధిగా పంటలు పండి ధరలు పడిపోయినప్పుడు లేదా పంటలు చేతికొచ్చిన సమయంలో ఉత్పత్తి ధరకంటే తక్కువ ధరకు పడిపోయినప్పుడు ఎమ్ఐఎస్ రంగంలోకి దిగుతుందన్నది తెలిసిందే. 2018?19 బడ్జెట్‌లో రూ. 500 కోట్ల కేటాయింపుతో ప్రారంభించిన ఆపరేషన్ గ్రీన్స్ స్కీమ్‌ను గుర్తుంచుకోండి. టమోటో, ఉల్లి పాయలు, బంగాళాదుంపలు మామూలుగా ఎదుర్కొంటున్న అస్థిర ధరల నియంత్రణకు ఉద్దేశించినట్లు చూపించినప్పటికీ అవసరమైన దానికంటే తక్కువగా బడ్జెటరీ కేటాయింపులు చేశారు. ఆపరేషన్ ఫ్లడ్ ప్రాతిపదికన, కనీసం ఈ మొత్తాన్నయినా ప్రకటించారు.ఈ పథకాన్ని అన్ని పండ్లు, కూరగాయలకు వర్తింపచేస్తూ, ఆత్మనిర్భర్ అభియాన్ కింద ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈ స్కీమ్‌ని మరింతగా విస్తరించింది. కానీ 2023 నాటికి ఈ పథకాన్ని దాదాపుగా విస్మరించేశారు. కూరగాయల ధరలు (పండ్ల విషయంలో కూడా) పడిపోయిన ప్రతి సందర్భంలోనూ నేను ట్వీట్ చేసినప్పుడు, ఇవి పాడైపోయే సరకులు అని సాధారణ పల్లవి పాడుతూ వచ్చేవారు. సాధారణ ప్రజానీకం నుంచి ఈ మాటలు వింటే వాటిని సులువుగా పక్కనపెట్టేయవచ్చు కానీ విధాన నిర్ణేతలు ఇంత భిన్నంగా ఉండ టానికి ఇది కారణం కాకూడదు. అమెరికాలో కూడా, ధరలు పడిపోయినప్పుడు రైతులు నష్ట పోకుండా ఒక యంత్రాంగాన్ని ఏర్పర్చారు. పాలధరలు పడి పోయిన సమయాల్లో స్కూల్ ఫీడింగ్ ప్రోగ్రామ్‌లలో పొందు పరిచేలా రైతులు మరింత చీజ్‌ని తయారు చేయాలని రైతులను కోరే యంత్రాంగాన్ని అమెరికా రూపొందించింది.స్ట్రాబెర్రీ ధరలు పతనం అయే సమయాల్లో ఇదే విధమైన కార్యక్రమాలు ఉంటున్నాయి. ప్రతిదీ సజావుగా ఉంటుందని చెప్పలేం కానీ, వ్యవ సాయ క్షేత్రాల నష్టాలను తగ్గించడానికి ఇప్పటికీ ప్రయత్నాలు జరుగు తున్నాయి. భారత్‌లో తగిన ఉష్ణోగ్రతా నియంత్రిత నిల్వ సౌకర్యాలు, ప్రాసె సింగ్‌పై ఆధారపడి ఉండే వాల్యూ ఛెయిన్‌ని పునర్నిర్మించడానికి, స్థానికంగా అందుబాటులో ఉంచేందుకు చిత్తశు ద్ధితో కూడిన ప్రయ త్నాలు చేపట్టాలి. ధరల క్షీణత పథకాన్ని అమలు చేసే యంత్రాంగం ద్వారా దీన్ని అమలు చేయాలి. కానీ మధ్యప్రదేశ్‌లో గతంలో స్కీమ్ వైఫల్యం చెందడం అనేది పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలి. మరింత ముఖ్యంగా ధరల అస్థిరత్వాన్ని అధిగమించడానికి రైతుల కోసం గ్యారంటీ ధరకు హామీ పడటం మార్గదర్శక స్ఫూర్తిగా ఉండాలి. కూరగాయల పెంపకందార్లకు గ్యారంటీ ధరను అందిస్తున్న కేరళ స్కీమ్ నుంచి వెలికివచ్చిన పాఠాలను నేర్చుకోవలసి ఉంటుంది.రైతుల కోసం భవిష్యత్తులో పండ్లు, కూరగాయల ధరలను స్థిరీకరించడంలోనే కాదు.. వైవిధ్యభరితమైన పంటల వైపు మారే విషయంలో వారికి సహకారం అందివ్వడంలో ఆపరేషన్ గ్రీన్స్ కి అతి పెద్ద సవాలు ఎదురవుతోంది. వినియోగదారులు ఇప్పటికే అత్యధిక మార్కెట్ ధరను చెల్లిస్తున్నారుభారీగా ఆర్గనైజ్ అయివుండే వ్యాపారంలో కూడా జరిగే బేరసారాల్లో రైతులే నిండా మునిగి పోతున్నారు. కాబట్టి పొలం నుంచి వైఫల్యానికి చెందిన గాథ మారాల్సి ఉంది. కొనసాగుతున్న వ్యవసాయ దుఃస్థితికి గాను సప్లయ్ ? డిమాండును మాత్రమే మనం నిందిస్తూ కూర్చోలేము.

## జనసేనకు నిరాశే మిగిలిందా

విజయవాడ, ఏప్రిల్ 7,జనసేన అధినేత పవన్ కల్యాణ్ మూడు రోజులు ఢిల్లీలోనే ఉన్నారు. ఆయన బీజేపీ పెద్దలను కలవాలన్న ప్రయత్నం ఫలించడం లేదు. మూడు రోజుల పాటు ఉన్నా అమిత్ షా అపాయింట్‌మెంట్ ఆయనకు లభించలేదు. కేవలం పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ ఇన్‌ఛార్జి మురళీధరన్ మాత్రమే పవన్ కలవగలిగారు. అంతకు మించి ఆయన ఢిల్లీ పర్యటనలో ఎలాంటి మార్పు లేదు. ఎన్నికలు సమీపిస్తుండటం, వారాహి యాత్రను కూడా త్వరలో ప్రారంభించాల్సి రావడంతో పవన్ కల్యాణ్ ఢిల్లీ పెద్దల వద్దనే తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమయి హస్తినకు వెళ్లినట్లు చెబుతున్నారు. రోడ్డు మ్యాప్ కోసం అడగేందుకని చెబుతున్నా.. టీడీపీ, బీజేపీ, జనసేన కలసి పోటీ చేయాలన్నదే పవన్ ఆలోచన. అమిత్ షా అపాయింట్‌మెంట్ దొరకకపోవడంతో ఢిల్లీ నుంచి వెనుదిరిగారు. తన ఆలోచనను మాత్రం జేపీ నడ్డా, ఇన్ చార్జి మురళీధరన్ ముందు ఉంచారంటున్నారు. అయితే వారి నుంచి ఎలాంటి రెస్పాన్స్ రాకపోవడంతో ఢిల్లీ నుంచి వెనుదిరిగినట్లు సమాచారం. అమిత్ షాను కలిస్తే తప్ప క్లారిటీ రాదు. అమిత్ షా కొంత టీడీపీ పట్ల సానుకూల వైఖరితో ఉన్నారన్న సమాచారం వచ్చిన తర్వాతనే ఢిల్లీకి జనసేనాని వెళ్లినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అమిత్ షా అందుకు అంగీకరిస్తే తాను పొత్తుపై చర్చలు ప్రారంభించవచ్చన్న ఆలోచనతో ఉన్నారు. అందుకే ఓపిగ్గా ఢిల్లీలో పవన్ కల్యాణ్ మకాం వేసినట్లు సమాచారం. కానీ అమిత్ షా నుంచి కలవాలని మాత్రంపిలుపు రాకపోవడంతో పవన్ కొంత అసహనంతోనే ఉన్నారని తెలిసింది. సినిమా షూటింగ్‌లతో బీజీగా ఉన్న పవన్ కల్యాణ్ ఢిల్లీ పెద్దలతో మాట్లాడి ఫైనల్ డీల్ కుదుర్చుకుందామని వెళ్లారు. కానీ మూడు రోజులు వెయిటింగ్‌లో ఉంచడం బీజేపీ పెద్దల ఆలోచన చెప్పకనే చెప్పినట్లు తెలుస్తోందంటున్నారు. టీడీపీతో పొత్తుకు బీజేపీ హైకమాండ్ ఇష్టంగా లేదన్న వార్తలు కూడా వెలువడుతున్నాయి. చంద్రబాబు మోదీపై వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలతో పాటు, కేంద్ర ఇంటలిజెన్స్ సర్వే ప్రకారం వైసీపీకే అధిక స్థానాలు దక్కుతాయని తేలడంతో టీడీపీని దూరంగానే ఉంచాలని వారు భావిస్తున్నట్లు సమాచారం. అందుకే పవన్ కు మూడు రోజుల పాటు అపాయింట్‌మెంట్ లభించలేదని చెబుతున్నారు. మరోవైపు పవన్ కల్యాణ? బీజేపీని వదులుకునేందుకు కూడా సిద్ధంగా లేరు. తనకు కేంద్ర నాయకులంటే ఇష్టమని, రాష్ట్ర నాయకులతోనే తనకు పొసగదని ఆ మధ్య పార్టీ ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ చెప్పిన సంగతి తెలిసిందే. ఇద్దరూ కలసి రాష్ట్రంలో పనిచేయాలంటే ఢిల్లీ పెద్దల సహకారం అవసరమని పవన్ భావించి ఓపికతో మూడు రోజులు వేచి ఉన్నారని చెబుతున్నారు. అక్కడి నుంచి ఫుల్లు క్లారిటీ వచ్చిన తర్వాతనే ఇక్కడ పొత్తుల విషయంపై ముందుకు వెళ్లాలన్న యోచనలో పవన్ ఉన్నారంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ మూడు రోజుల హస్తిన పర్యటన అనుకున్నంత మేర... ఆశించినంత రీతిలో జరగలేదన్నది వాస్తవం. మరి పవన్ కల్యాణ్ తదుపరి అడుగు ఎలా పడుతుందన్నది చూడాల్సి ఉంది.

## ఆత్రేయపురానికి అరుదైన గుర్తింపు



కాకినాడ, ఏప్రిల్ 7,నోట్లో పెట్టుకుంటే కరిగిపోయే పూతరేకులకు కేరాఫ్ అడ్రస్ అయిన ఆత్రేయపురం పూతరేకులకు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో భౌగోళిక గుర్తింపు లభించింది. జీఐ ట్యాగ్ సంస్థ ఆత్రేయపురం పూతరేకులకు భౌగోళిక గుర్తింపు ఇస్తూ ప్రకటన చేసింది. ఈ వార్త తెలుసుకున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు వందల చరిత్ర కలిగిన ఆత్రేయపురం పూతరేకులకు ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. పూతరేకులు చాలా ప్రాంతాల్లో లభ్యం అవుతున్నప్పటికీ ఆత్రేయపురం పూతరేకులు అంటే జనాలు మరింత ఆసక్తి చూపిస్తుంటారు. కొనడానికి, తినడానికి ఎంత దూరం అయినా వస్తుంటారు. ఇక్కడ తయారైన పూతరేకులకు చాలా డిమాండ్ ఉండగా.. నోట్లో వేసుకోగానే కరిగిపోవడంతో పాటు అదిరిపోయే టేస్ట్ కలిగిన విభిన్న రకాల పూతరేకులు కేవలం ఆత్రేయపురంలోనే దొరుకుతాయి. రుచి, శుచి, ప్రత్యేకత ఇక్కడి సొంతం. అందుకే ఆత్రేయపురం పూతరేకులకు అంతటి డిమాండ్ ఏర్పడింది. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించడంతో ఆత్రేయపురం పూతరేకుల మరో ఘనత సాధించినట్లు అయింది.ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఇప్పటి వరకు కేవలం 18 ప్రాంతాల్లో చారిత్రక నేపథ్యం ఉన్న వాటికే జియోలాజికల్ ఇండికేషన్స్‌లో చోటు లభించాయి. వాటిలో కొండపల్లి బొమ్మలు, తిరుపతి లడ్డూ, ఉప్పాడ జిందానీ చీరలు, బందరు లడ్డూ ఇలా కొన్ని ప్రాముఖ్యమైనవి ఉండగా తాజాగా ఆత్రేయపురం పూతరేకులు ఈ జాబితాలో చేరాయి. మరో నాలుగు నెలల్లో గెజిట్ విడుదల చేస్తుందని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వెల్లడించారు. దామోదర్ సంజీవయ్య న్యాయ విశ్వ విద్యాలయానికి చెందిన మాకిరెడ్డి మనోజ్, ఆత్రేయపురం పూతరేకుల సంఘ నాయకులు కలిసి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను కలిసి భౌగోళిక జనరల్‌ను అందించారు.రాజమండ్రి నుంచి కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆత్రేయపురం పూతరేకులకు చాలా ప్రత్యేకత ఉంది. ఆత్రేయపురంలో 400 ఏళ్ల నుంచి పూతరేకులు తయారు అవుతున్నట్లు ఆధారాలు ఉన్నాయి. ఇక్కడి పూర్వీకులు పూతరేకుల తయారీను వృత్తిగా చేసుకున్నట్లు కూడా స్థానికులు చెబుతారు. ప్రస్తుతం ఆత్రేయపురంలో సుమారు 300 వరకు దుకాణాలు ఉండగా ఇళ్ల వద్దనే ఉండి తయారు చేసే వారు చాలా మంది ఉన్నారు. ఇక్కడి ఇంటింటా పూతరేకులు తయారు చేసే మహిళలు ఉండడం గమనార్హం. విభిన్న రకాల పూతరేకుల తయారీకీ కూగా ఆత్రేయపురం తన ప్రత్యేకతను చాటుకుంది.పంచదార, బెల్లం, నేతితో తయారైన పూతరేకులతో పాటు డ్రైఫ్రూట్స్, చాక్లెట్, షుగర్ ఫ్రీ, ఇంకా పలు రకాల ఫ్లేవర్లతో పూతరేకులను ఇక్కడ తయారు చేస్తున్నారు. దేశ విదేశాలకు ఆత్రేయపురం నుంచి పూతరేకులు వెళ్తున్నాయి. ఆర్డర్ల ఇచ్చి మరీ చాలా మంది ఇక్కడి నుంచి పూతరేకులను తెప్పించుకొని తింటారు. హైదరాబాద్, బెంగళూర్, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో కూడా ఆత్రేయపురం పూతరేకులను ప్రత్యేకంగా అమ్ముతుంటారు. చాలా స్వీట్స్ దుకాణాల్లో కూడా ఆత్రేయపురం పూత రేకులు దొరుకుతాయంటేనే వాటికి ఉన్న క్రేజ్ అర్థం అవుతోంది.

## 7 లక్షల సైనికులతో జగనన్నే మా భవిష్యత్తు

విజయవాడ, ఏప్రిల్ 7,అధికార వైసీపీ మరో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టబోతుంది. ఇప్పటికే ప్రణాళికలను సిద్ధం చేసింది. 7 లక్షల మంది సైనికులతో ప్రతి ఇంటికీ 'జగనన్నే మా భవిష్యత్తు' అంటూ ముందుకెళ్లాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పట్టణాలు మొదలు మారుమూల గ్రామంలో ఉన్న ప్రజల వద్దకు వెళ్తారు. జగనన్న సారథ్యంలోని వై స్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికి వివరించేందుకు తలపెట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమమే 'జగనన్నే మా భవిష్యత్తు'. 'మా నమ్మకం నువ్వే జగన్'. క్షేత్రస్థాయిలోని ప్రతి ఇంటికి వెళ్లి చేస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు వివరించడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ 7 లక్షల మంది కార్యకర్తలతో సైన్యాన్ని నియమించింది. ప్రతి గ్రామ సచివాలయానికి ముగ్గురు చొప్పున కన్వీనర్లు.. ప్రతి 50 ఇళ్లకు ఇద్దరు చొప్పున గృహ సారథులను ఏర్పాటు చేయనున్నారు.ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 7 వ తేదీన ప్రారంభిస్తారు. ఏప్రిల్ 20 వ తేదీ వరకూ అంటే 14 రోజుల ఖపాటు కొనసాగుతుంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తల నేతృత్వంలో 15,004 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని 1.6 కోట్ల ఇళ్ల వద్దకు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు వెళ్లి ప్రజలతో మాట్లాడనున్నారు. గత ప్రభుత్వానికి.. ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాను వివరించడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్నసంక్షేమ, అభివృద్ధి ఫలాలను వివరించనున్నారు. 'పీపుల్స్ సర్వే'లో భాగంగా ప్రతి ఇంట్లోనూ పౌరులను ఐదు ప్రశ్నలు అడిగి.. వారు చెప్పిన సమాధానాలను 'ప్రజా మద్దతు పుస్తకం'లో నమోదు చేసి రశీదు ఇస్తారు. ఆ తర్వాత జగన్ సర్కారుకు మద్దతు తెలిపేందుకు అంగీకరించిన వారితో 82960 82960 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వాలని ఆ కుటుంబ సభ్యులను గృహ సారథులు విజ్ఞప్తి చేస్తారు. ఇలా మిస్డ్‌కాల్ ఇచ్చిన ఒక్క నిమిషంలోగా వారికి సీఎం జగన్ సందేశంతో కూడిన ఐవీఆర్ఎస్ కాల్ వస్తుంది.ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ పట్ల ప్రజల అభిప్రాయాన్ని, వారి సంతృప్తిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వైసీపీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రజల అంచనాలకు అనుగుణంగా పార్టీ అజెండాను రూపొందించుకుని పనిచేయాలనే దిశగా ముందుకెళ్తోంది. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా వాడవాడలా ప్లకార్డ్ ప్రదర్శనా క్యార్యక్రమం జరుగుతోందని ఆ పార్టీ నేతలు తెలిపారు. ప్రభుత్వ పథకాలతో సంతృప్తి చెందిన వారికి ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించి, వారితో స్వచ్ఛందంగా ప్లకార్డు ప్రదర్శించి ప్రజలు మద్ధతును సమీకరించి వాటి ప్రచారాన్ని నిర్వహిస్తోంది.

## ఆంధ్రా సరిహద్దులో మరో వివాదం

విజయనగరం, ఏప్రిల్ 7డిశా, ఆంధ్రప్రదేశ్ మధ్య సరికొద్ద సరిహద్దు వివాదం మొలకెత్తింది. అయితే ఈ వివాదానికి కేంద్రం రాజకీయమే కారణమన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రసాద్ చేసిన ఒక ప్రకటన ఈ వివాదానికి కారణమన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల మధ్య కోరాపుట్ జిల్లాలో ఉన్న కోటియా అనే ప్రాంతంనుంచి ఏపీ పోలీసులు వైదొలగాలంటూ చేసిన ప్రకటన ఈ సరికొత్త సరిమద్దు వివాదానికి కారణమైంది. కోటియా ప్రాంతంలోని 21 గ్రామాల నుంచి ఏపీ పోలీసులు వెనక్కు వెళ్లాలని ప్రధాన్ ఒడిశా అవతరణ దినోత్సవం వేదికగా ఒక ప్రకటన చేశారు. ప్రస్తుతం ఈ ప్రకటనే సరికొత్త వివాదానికి కారణమైంది. వాస్తవానికి సరిహద్దు వివాదం సుప్రీం కోర్టులో ఉండగా సరిగ్గా ఒడిశా అవతరణ దినోత్సవం నాడు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వివాదాస్పద ప్రకటన చేశారు.ఇది రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. సహజంగానే ప్రదాన్ ప్రకటనను బీజేపీ ఒడిశా శాఖ సమర్థించింది. అదే సమయంలో ప్రధాన్ వ్యాఖ్యలను అధికార బీజు జనతాదళ్ ఖండించింది. దీంతో బిజూ జనతాదళ్, బీజేపీల మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరుగుతోంది. బిజూ జనతా దళ్ నాయకురాలు, రాష్ట్ర రెవెన్యూ మంత్రి ప్రమీలా మల్లిక్ ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాలంటూ ఎన్.డి.ఏ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.ఇది సుప్రీం కోర్టు విచారణలో ఉండగా కేంద్ర మంత్రి దీని గురించి వ్యాఖ్యానించవచ్చా, ఈ విధంగా వ్యాఖ్యానించడం కోర్టు ధిక్కరణ కిందకు రాదా అన్న చర్చ మొదలైంది. రెండు రాష్ట్రాలు చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలంటూ కొద్ది కాలం కిందట కేంద్ర మంత్రి ధర్మేంద్ర పధాన్ స్వయంగా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకూ లేఖ రాశారు. ఇంతలోనే ఈ విషయంలో ఆయన వివాదాస్పద ప్రకటన చేయడం రాజకీయ లబ్ధి కోసమేనన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేడీని ఇరకాటంలో పెట్టడమే లక్ష్యంగా ఆయనీ వ్యాఖ్యలు చేసినట్లు పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కోరాపుట్ జిల్లా గత ఇరవై ఏళ్లుగా బీజేడీ ఓటు బ్యాంకుగా, పటిష్ఠమైన కంచుకోటగా ఉంది. ఇప్పుడు ఈ జిల్లాపై బీజేపీ కన్ను వేసింది

## రుపాయికే బిర్యానీ

ఒంగోలు, ఏప్రిల్ 7, బిర్యానీ.. ఈ పేరు వింటే చాలు భోజన ప్రియుల నోట్లో నీళ్లూరుతాయి. ముఖ్యంగా హైదరాబాద్ చికెన్ బిర్యానీ, కశ్మీరి బిర్యానీ అంటే తినడానికి సిద్ధమైపోతుంటారు. వారంలో కనీసం మూడు, నాలుగు రోజులైనా బిర్యానీ తినకుండా ఉండలేరు కొందరు. ఘుమఘుమలాడే బిర్యానీ దొరుకుతుందంటే ఎంత దూరం అయినా వెళ్తుంటారు. అందులోనూ ఆఫర్ ఉందంటే ఇక అక్కడే కూర్చొని కడుపునిండా తిని.. పార్సల్ కూడా పట్టుకొని వస్తుంటారు. ఇలాంటి ఘటనే ప్రకాశం జిల్లాలో చోటు చేసుకుంది. కేవలం ఒక్క రూపాయికే చికెన్ బిర్యానీ ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇక ఈ విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున ఆ హోటల్ కు చేరుకున్నారు. కానీ రూపాయి నాణేలకు బదులుగా నోటు ఇస్తేనే...అని తెలియడంతో చాలా మంది వెనుదిరిగారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో కొత్తగా ఓ హోటల్ ప్రారంభించారు. అయితే మొదటి రోజు కావడంతో అదిరిపోయే ఆఫర్ ప్రకటించి భోజన ప్రియులను టెంప్ట్ చేశారు. ఒక్క రూపాయి నోట్ ఉంటే చాలు చికెన్ బిర్యానీ పార్శిల్ తీసుకెళ్లొచ్చని ప్రకటించారు. అంతే ఇక రూపాయి నోట్ ఇచ్చి బిర్యానీ తీసుకెళ్లేందుకు మాసం ప్రియులు ఉదయం నుంచే హోటల్ ముందే క్యూ కట్టారు. రూపాయికే బిర్యానీ ఇస్తున్న విషయం తెలుకున్న మరికొంత మంది నాణేలు పట్టుకొని రాగా.. నోటు ఇస్తేనే బిర్యానీ అని నిర్వాహకులు చెప్పారు. దీంతో పలువురు ఇళ్లకు వెళ్లిపోయారు. రూపాయి నోటు పట్టుకొని కూడా చాలా మందే హోటల్ కు రాగా... హోటల్ ఆవరణ ప్రాంతమంతా రద్దీగా మారింది. ఇప్పటికే మూడు వందల మంది వరకు వచ్చారని.. ఇంకా మూడు వందల మంది వచ్చినా ఇబ్బంది లేకుండా చికన్ బిర్యానీ అందిస్తామని హోటల్ నిర్వాహకులు తెలిపారు. మీ దగ్గర కూడా నోట్ ఉంటే వెంటనే వెళ్లండి. రుచికరమైన బిర్యానీని రూపాయికే సొంతం చేసుకోండిబిర్యానీ పేరు చెబితేనే మన నోరూరుతుంది. బిర్యానీ నచ్చని భోజన ప్రియులు ఎవరు ఉండరంటే అతిశయోక్తి కాదు. అలాంటి బిర్యానీని కేవలం ఐదంటే ఐదు పైసలకు అందిస్తే ఇంకేం ఎగబడి తింటారు. ఇలాగే ఓ హోటల్ ప్రారంభ ఆఫర్‌గా ప్రకటిస్తే జనాలు ఎగబడి తిన్నారు. ఆ ఆఫర్ కొన్ని షరతులతో విధించినా కూడా అనూహ్య స్పందన రావడంతో ఆ హోటల్ కిటకిటలాడింది. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఇంతకీ ఈ ఆఫర్ ఎక్కడ, ఇంత తక్కువ ధరకు ఎందుకిస్తున్నారు వంటి విషయాలను మనం ఇప్పుడు తెలుసుకుందాం. లెట్స్ వాచ్ దిస్ ఐదు పైసలకే బిర్యాని స్టోరీ..!చిత్తూరు జిల్లా పలమనేరులో మధు ఫ్యామిలీ డాబాను కొత్తగా ప్రారంభించారు. ఈ ఫ్యామిలీ డాబా యాజమాన్యం 5 పైసలకే బిర్యానీ అందిస్తున్నట్లు బంపర్ ఆఫర్ ప్రకటించారు. అది కూడా ఈ ఒక్కరోజు మాత్రమే అని చెప్పడంతో డాబాకు జనం క్యూ కట్టారు. దీంతో పాటు బ్లాక్ అండ్ వైట్ డ్రెస్ కోడ్ లో వచ్చిన కస్టమర్లకు 50% రాయితీ ఇస్తామని మరో ఆఫర్ కూడా ఇచ్చింది రెస్టారెంట్ యాజమాన్యం. ఇక ఇదే బ్లాక్ అండ్ వైట్ డ్రెస్ కోడ్ తో.. మూడు రోజుల పాటు 25 శాతం రాయితీ అందిస్తున్నారు నిర్వాహకులు. దీంతో హోటల్ వద్ద ఐదు పైసల కాయిన్ తో క్యూ కడుతున్నారు నగర వాసులు. ఒక్కసారిగా చిన్నాపెద్దా అందరూ ఎగబడడంతో ఆ హోటల్ తాకిడిని తట్టుకోలేకపోయింది. అంత మంది తరలి రావడంతో యాజమాన్యానికి ఏం చేయాలో దిక్కుతోచలేదు. వందలాది మంది తరలి రావడంతో ప్రస్తుతం రెస్టారెంట్ ప్రాంగణం కిక్కిరిసి పోయింది.

## నెల్లూరులో రియల్ పుష్పసీన్

నెల్లూరు, ఏప్రిల్ 7,పుష్ప సినిమాలో ఎర్రచందనం స్మగ్లర్లు, పోలీసుల మధ్య లెక్కలేనన్ని ఛేజింగ్ సీన్లు, ఫైటింగ్ సీన్లు ఉంటాయి. సరిగ్గా అలాంటి సీనే ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జరిగింది. నెల్లూరు జిల్లా రాపూరు మండలంలో పోలీసు వాహనాన్ని ఎర్ర చందనం స్మగ్లర్లకు చెందిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో డక్కిలి ఎస్సై నాగరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన్ను నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాపూరు అటవీ ప్రాంతం నుంచి స్మగ్లర్లు కారులో ఎర్రచందనం తరలిస్తున్నట్లు స్థానిక ఎస్సైకు సమాచారం అందింది. డక్కిలి మీదుగా తిరుపతి హైవే వైపు ఆ కారు వెళ్తున్నట్లు తెలియడంతో డక్కిలి ఎస్సై నాగరాజుకు రాపూరు పోలీసులు సమాచారం ఇచ్చారు. దీంతో డక్కిలి పోలీసులు అలర్ట్ అయ్యారు. ఎస్సై నాగరాజు వాహనంలో వారిని ఛేజ్ చేసేందుకు బయలుదేరారు. స్మగ్లర్లను అడ్డగించారు. దీంతో స్మగ్లర్లు పారిపోయేందుకు ప్రయత్నించారు. ఈ ఛేజింగ్ లో ఓచోట స్మగ్లర్ల వాహనం ఆగింది. అక్కడితో వారు ఆగిపోయారనుకున్నారు పోలీసులు. పోలీస్ జీప్ వేగంగా ముందుకెళ్లింది.

ఆ తర్వాతే అసలు సీన్ మొదలైంది. స్మగ్లర్లు కారుతో పోలీస్ జీపుని ఢీకొట్టారు. ఎస్సై నాగరాజుకి గాయాలు కావడంతో స్మగ్లర్లు భయపడ్డారు. కారుని అక్కడే వదిలిపెట్టి పారిపోయారు. కారులో ఎర్రచందనం దుంగలు లేవు. కానీ అందులో ఉన్నవారు స్మగ్లర్లే అని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. పోలీసు జీపు పైకి రావడం, కారుతో ఢీకొట్టి పారిపోవడం చూస్తుంటే వారు కచ్చితంగా స్మగ్లర్లేనని అంటున్నారు. ఎర్రచందనం చిత్తూరు జిల్లా అటవీ ప్రాంతంలో విరివిగా దొరికినా.. వాటిని నెల్లూరు జిల్లాలోని కొండకింద పల్లెల్లో నిల్వ చేస్తుంటారు. రాపూరు, డక్కిలి అటవీ ప్రాంతాల్లో కూడా ఎర్రచందనం డంప్ లు ఉంటాయని సమాచారం. దీంతో స్మగ్లర్ల కదలికలకు ఈ రెండు ప్రాంతాలు ఫేమస్ అయ్యాయి. ఎర్రచందనం రవాణాకోసం కూడా ఇదే మార్గాన్ని ఉపయోగిస్తుంటారు స్మగ్లర్లు. ఇటీవలకాలంలో ఎర్రచందనం స్మగ్లింగ్ పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. దీంతో కొన్నాళ్లుగా చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో స్మగ్లర్ల కదలికలు దాదాపుగా ఆగిపోయాయి. కానీ ఇప్పుడు స్మగ్లర్లు కారులో వెళ్తున్నారనే సమాచారం పోలీసులకు రావడంతో రాపూరు ఎస్సై వాహనాల తనిఖీ చేపట్టారు. వారికి కారు దొరక్కపోవడంతో ఆయన డక్కిలి ఎస్సైకి సమాచారమిచ్చారు. వారు కారుని వెంబడించే క్రమంలో కారు ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో డక్కిలి ఎస్సై గాయాలతో ఆస్పత్రిలో చేరారు. పోలీసులు ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్నారు. ఎస్సైకి తీవ్ర గాయాలు కావడంతో స్మగ్లర్లను వెదికి పట్టుకునేందుకు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేశారు. అయితే అప్పటికే స్మగ్లర్లు కారు వదిలిపెట్టి పారిపోయారు. స్మగ్లర్లు అటవీ ప్రాంతంలోకి పారిపోతే వారిని పట్టుకోవడం కష్టం. కానీ పోలీసులు మాత్రం ప్రత్యేక టీమ్ లతో వారిని వెదుకుతున్నారు. ఘటన జరిగిన ప్రాంతం రెండు జిల్లాలకు సరిహద్దులో కావడంతో ఇటు నెల్లూరు, అటు తిరుపతి పోలీసులు ఈ వ్యవహారంపై ఫోకస్ పెట్టారు. రెండు జిల్లాల్లో అనుమానాస్పద కదలికలపై నిఘా పెట్టారు. అనుమానాస్పద వ్యక్తులు ఎక్కడైనా తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు.

# లోకేష్ వర్సెస్ కేతిరెడ్డి...



అనంతపురం, ఏప్రిల్ 7, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, టీడీపీ నాయకుడు నారా లోకేస్ మధ్య మాటల యుద్ధం సాగుతోంది. అధికారంలోకి రాగానే కేతిరెడ్డి భూ అక్రమాలపై విచారణ జరిపిస్తామని లోకేష్ ప్రకటించారు. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం సమీపంలోని ఎర్రగుట్టను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆక్రమించి విలాసవంతమైన ఫామ్ హౌస్ నిర్మించుకున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేతిరెడ్డి భూకబ్జాలపై ప్రత్యేక బృందంతో విచారణ చేయిస్తామని ప్రకటించారు. గుట్టపై విలాసవంతమైన భవనంతో పాటు అందులో రేసింగ్ ట్రాక్, గుర్రపు స్వారీ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్నారని లోకేష్ ఆరోపించారు.ధర్మవరం రెవెన్యూ పరిధిలోని 902 నుంచి 909 సర్వే నంబర్లలో ఎర్రగుట్ట పైన ఉన్న 15 ఎకరాలను దొంగ పత్రాలు సృష్టించి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కాజేశారని ఆరోపించారు. ఎర్రగుట్టపై భూములను కొట్టేయడానికి అక్రమంగా లింకు డాక్యుమెంట్లు సృష్టించినట్లు తెలిపారు. హైదరాబాదుకు చెందిన ఓ ఫైనాన్స్ కంపెనీ నుంచి సదరు సర్వేనెంబర్ పై రుణాలు తీసుకున్నట్లు డాక్యుమెంట్లు తయారుచేశారని.. రుణాలు తిరిగి చెల్లించకపోవడంతో వాటిని వేలంలో తమ కుటుంబ సభ్యులు కొన్నట్లు రికార్డులు తయారుచేసి భూములను కొట్టేశారని ఆరోపించారు. ఎర్రగుట్టపై మరో 5 ఎకరాలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కుటుంబంలోని మహిళ పేరుతో ఆన్లైన్లో నమోదు చేశారని.. ఇవి పిత్రార్జితంగా ఆమెకు సంక్రమించినట్లు రికార్డుల్లో చూపారన్నారు. ఆమెది కర్నూలు జిల్లా అయితే ఇక్కడి వారికి వివాహం చేశారని లోకేష్ ఆరోపించారు. కర్నూలు జిల్లాకు చెందిన మహిళ తండ్రికి ఇక్కడ గుట్టపై భూమి ఎలా సంక్రమించిందని అధికారుల్ని ప్రశ్నించారు.ఎర్రగుట్టపై ఉన్న సర్వే నంబర్లకు సంబంధించి రికార్డులు సమర్పించాలని ఆర్.టి.ఐ ద్వారా అడగితే వాటికి సంబంధించిన రికార్డులు లేవంటూ అధికారులు సమాధానం ఇస్తున్నారని చెప్పారు. రికార్డుల్లో లేని భూమి ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేరుతో ఎలా నమోదు అయిందని ప్రశ్నించారు. తెదేపా అధికారంలోకి రాగానే ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భూ అక్రమాలతో పాటు రాష్ట్రంలోని వైకాపా ఎమ్మెల్యేలందరి అవినీతిపై ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.నారా లోకేష్ ఆరోపణలతో ధర్మవరం ఎమ్మెల్యే ఉండవల్లిలో ప్రత్యక్షమయ్యారు. కరకట్ట మీద సిఎం నివాసం ఎలా కట్టారని ప్రశ్నించారు. నదిని ఆక్రమించి నిర్మించిన ఇంట్లో చంద్రబాబు నాయుడు ఎలా ఉంటున్నారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో అక్రమ కట్టడాలని చెప్పిన చోట ఎలా నివాసం ఏర్పరచుకున్నారని నిలదీశారు. చంద్రబాబు నాయుడు నివాసమే అక్రమమమని, కబ్జా చేసిన ఇంట్లో చంద్రబాబు నాయుడు కుటుంబం నివాసాన్ని ఏర్పాటు చేసుకుందని ఆరో?పించారు. ధర్మవరంలో తన భూములకు రికార్డులు ఉన్నాయని ప్రకటించారు. తనపై చేసిన ఆరోపణలు రుజువు చేస్తే రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు.ఎమ్మెల్యే కేతిరెడ్డి ఎర్రగుట్ట మీద ఉన్న భూముల్ని రైతుల నుంచి కొన్నానని పేర్కొన్నారని, రికార్డులు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ప్రకారం.. కేతిరెడ్డి తమ్ముడు భార్య గాలి వసుమతి పేరుతో కొన్నది కేవలం 25.38 ఎకరాలు మాత్రమేనని లోకేష్ చెప్పారు. గుట్టపైన మొత్తం 45 ఎకరాలు ఆక్రమణలో ఉందని, మిగిలిన 20 ఎకరాలు మొత్తం కబ్జా చేశారన్నారు. గూగుల్ మ్యాప్స్ ఆధారంగా కేతిరెడ్డి ల్యాండ్ ను కొలవగా 45.47 ఎకరాలుగా చూపిస్తోందని, మిగిలిన 20 ఎకరాలు ఎక్కడినుంచి వచ్చిందని ప్రశ్నించారు. దమ్ముంటేఎర్రగుట్టపై ఉన్న భూమిని కొలిపించే దమ్ము ఉందా అని లోకేష్ నిలదీశారు.ఎర్రగుట్టపై సర్వే నంబర్లు 904, 905, 908, 909 లో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తమ్ముడి భార్య గాలి వసుమతి పేరుతో రైతుల నుంచి భూములు కొన్నట్టు రికార్డులో ఉందని, . మొత్తం రైతుల నుంచి 25.38 ఎకరాలు కొన్నట్టు రికార్డుల్లో ఉందని, ఇందులో 8 ఎకరాలు పిత్రార్జితంగా వచ్చినట్లు రికార్డులో ఉందని, కర్నూలుకు చెందిన గాలి వసుమతికి ఇక్కడ వంశపారపరంగా భూములు ఎలా సంక్రమించాయని ప్రశ్నించారు. మొత్తం రికార్డుల ప్రకారం కేతిరెడ్డి కుటుంబం కొనుగోలు చేసింది కేవలం 25.38 ఎకరాలు మాత్రమే అని వివరించారు.ఎర్రగుట్టపై మొత్తం 45.47 ఎకరాలు ఆక్రమించుకొని విలాసమంతమైన ఫామ్ హౌస్, తోటలు, బోటింగ్ లాంటివి ఏర్పాటు చేసుకున్నాడని ఆరోపించారు. . కేతిరెడ్డి అక్రమాన్ని గూగుల్ మ్యాప్ పట్టించింది. గూగుల్ మ్యాప్ ద్వారా కేతిరెడ్డి స్వాధీనంలో ఉన్న భూమిని కొలువగా 45.47 ఎకరాలు చూపిస్తోంది. రికార్డుల్లో 25.38 ఎకరాలు మాత్రమే ఉందని, మిగిలిన 20 ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చిందని, దీనికి ఏం సమాధానం చెప్తావు కేతిరెడ్డి అని నిలదీశారు. అప్రతీ రోజూ ధర్మవరం వీధుల్లో కేతిరెడ్డి యాక్టింగ్ మంగళగిరి కరకట్ట కమల్ హాసన్ని మించి పోతోందని నియోజకవర్గంలో ఏ అక్రమం అడ్రస్ లాగినా నీ దగ్గరే తేలుతోందన్నారు.కబ్జా కదిపినా గుడ్ మార్నింగ్ కేటురెడ్డి దేనని స్పష్టం అవుతోందని, చిత్రావతి నది ఉప్పలపాడు రీచ్ నుంచి తరలించే టిప్పర్లన్నీ కేటువేసనంటున్నారని గుడ్ మార్నింగ్ షూటింగ్లో ఎర్రగుట్ట కబ్జా, చెరువు పూడ్చి ఫాంహౌస్ కట్టుకోవడం, వందల ఎకరాల కబ్జా, చిత్రావతి నది నుంచి ఇసుక మాఫియా ఎపిసోడ్ల స్కిట్ల షూట్కి ఎప్పుడూ ప్లాన్ చేయలేదా అని లోకేష్ ఎద్దేవా చేశారు.

# రాష్ట్ర ప్రజల భరోసా వైఎస్ జగన్మోహన్ రెడ్డి

**ప్రజలకు మంచి చేయడమే జగన్ ఏకైక లక్ష్యం**

**అర్హత ఉన్న వారందరికీ నేరుగా సంక్షేమ ఫలాలు**

**వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి**



బద్వేలు రాష్ట్ర ప్రజల భరోసా ముఖ్యమంత్రి వై జగన్మోహన్ రెడ్డి అని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి అన్నారు ప్రజలకు మంచి చేయడమే జగన్మోహన్ రెడ్డి ఏకైక లక్ష్యమని ఆయన పేర్కొన్నారుజగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడానికి ముందు శుక్రవారం బద్వేలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు సమావేశంలో ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పై రాష్ట్ర ప్రజలకు ఎంతో నమ్మకం ఉందన్నారు గత నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేసినట్టు చెప్పారు అర్హత కలిగినవారికి దళారీ పెత్తనం లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సంతోషంగా ఉన్నారన్నారు గిట్టనివారు తప్పుడు ప్రచారం చేస్తూ రాష్ట్ర పరువు తీసే ప్రయత్నాల్లో ఉన్నారని వారి మాటలు ఏమాత్రం విశ్వసించవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయవంతం చేస్తామని చెప్పారు బద్వేలు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి సత్యం పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాలు ప్రజల నుండి తెలుసుకుంటామని ఆయన పేర్కొన్నారు జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంలా తీసుకుపోతామని గోవిందరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో వైకాపా ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొంటారని చెప్పారు సమావేశంలో బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ సాయి కృష్ణ గోపాల స్వామి సివిల్ సప్లై డైరెక్టర్ సుందర్ రామిరెడ్డి సగర సంగం చైర్మన్ రమణమ్మ బద్వేల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కరెంట్ రమణారెడ్డి వైకాపా నాయకులు సింగ సాని శివయ్య వెంకటేశ్వర్లు యద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు

### అధికార లాంఛనాలతో నేవి కమాండో అంత్యక్రియలు

విజయనగరం హెలికాప్టర్ ప్రమాదంలో మృతిచెందిన నేవి కమాండో చందక గోవింద్ పార్థివ దేహం అయన స్వగ్రామం చీపురుపల్లి మండలం పర్లకు చేరుకుంది. విశాఖ లోని ఐ.ఎన్.ఎస్ కర్ణ లో నేవి అధికారులు నివాళు లర్పించి అనంతరం స్వగ్రామానికి తరలించారుర. గరివిడి మండలం పెనుబర్తి గ్రామం నుండి 20 కి.మీ మేర ర్యాలీగా గోవింద్ పార్థీవదేహం తీసుకువచ్చారు. చిన్న వయసులోనే తమను వదిలేసి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడంటూ తల్లి చందక లక్ష్మి కన్నీటి పర్యంతమయింది. ప్రభుత్వ లాంఛనాలు ప్రకారం అంత్యక్రియలు చేపట్టారు

# వైకాపా భేటీ రసాభసా

ఏలూరు జగనన్న మా భవిష్యత్తు పోస్టర్ విడుదల చేసే క్రమంలోఅధికార పార్టీ .వైసీపీ లో అంతర్గత విబేధాలు బయటపడ్డాయి. పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఎదురుగానే వర్గ విబేధాలు భగ్గుమన్నాయి. పోలవరం మండల కేంద్రం శుక్రవారం జరిగిన జగనన్న, మా భవిష్యత్ కార్యక్రమము రసా భసా గా సాగింది. బూతు పురాణాలతో కుర్చీలతో బహిరంగ గానే అధికార పార్టీ నాయకులు ఒకరికొకరు తిట్టుకున్నారు.

# పాలనపై గవర్నర్ నజర్



విజయవాడ, ఏప్రిల్ 7,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనపై గవర్నర్ అబ్దుల్ నజీర్ దృష్టిసారించా రు. ఇటీవల ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ఓ సమాచారం పంపారు. ప్రతీ నెలా తనకు ప్రోగ్రెస్ రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వంలోని ప్రతి శాఖకు సంబంధించి ప్రతి నెలా జరిగిన పరిణామాలపై నివేదిక ఇవ్వాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే నివేదికల ఆధారంగానే తాను రిపోర్టులు తయారు చేసి కేంద్రానికి పంపే అవకాశం ఉంది. ప్రతీ నెలా రిపోర్టులు అడుగుతున్నందున? అన్ని అంశాలపై గవర్నర్కు స్పష్టత ఇవ్వాల్సిందేనని అధికారవర్గాలు భావిస్తున్నాయి. మొన్నటి వరకూ ఉన్న గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నెలవారీ నివేదికలు అడగలేదు. గత నెల 29న గవర్నర్ కార్యాలయం నుంచి పాలనాపరమైన అంశాలపై ప్రతినెలా నివేదిక పంపాలంటూ సాధారణ పరిపాలన శాఖకు లేఖ అందింది. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర హోంమంత్రికి నివేదిక పంపాల్సి ఉన్నందున ప్రతి నెలా 3లోగా ఆయా అంశాలపై నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. మరో రెండు రోజులు అదనపు సమయం తీసుకోవచ్చు తప్ప అంతకు మించి జాప్యం చేయవద్దంటూ రాజ్ భవన్ నుంచి స్పష్టమైన సంకేతాలు వెళ్లాయంటున్నారు. గవర్నర్ కార్యాలయం నుంచి ఈ తరహా ఆదేశాలు రావడం అధికారవర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. రాష్ట్రంలోని పరిస్థితులు, ప్రజల స్థితిగతులు, కీలక రంగాల్లో అభివృద్ధి వంటి అంశాపై గవర్నర్ కార్యాలయం నివేదిక కోరింది. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ ప్రాధాన్యతా స్కీముల వివరాలు అడిగారు. రాష్ట్రంలో నిత్యావసర ధరలు, ప్రజలపై ప్రభావం వంటి అంశాలను పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగాల్లో సాధించిన వృద్ధిపై నివేదిక కోరారు. నీటి పారుదల రంగంలో పరిస్థితులు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమంతో పాటు వైద్య సేవలు, సామాజిక ఫెన్షన్లు, నిత్యావసర సరుకుల పంపినీ, విద్యుత్ సరఫరా, ఇంధన రంగం వృద్ధి, వ్యవసాయ రంగంలో సంస్కరణలు, స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్రప్రదేశ్, ఎస్సీ, ఎస్టీల కేసుల నమోదు వంటి పలు అంశాలపై గవర్నర్ కార్యాలయం నివేదిక కోరింది. రాష్ట్రంలో పేదలకు గృహ నిర్మాణం, పేదరిక నిర్మూలన చర్యలు, పిల్లలు, మహిళల సంక్షేమ పథకాలు, బాలికా విద్య, వికలాంగుల సంక్షేమం, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి చేపట్టిన చర్యలను ఆ నివేదికలో పొందుపరచాలని గవర్నర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, ప్రాధాన్యతలు, పాలనాపరమైన అంశాలపై గవర్నర్ కార్యాలయం నెలవారీ నివేదిక కోరడంపై రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇది సాధారణ వ్యవహారంగానే కొందరు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గవర్నర్ నివేదిక ఇవ్వడమనేది పాలనాపరమైన అంశంలో భాగమేనని చెపుతున్నారు. అయితే వివిధ రాజకీయ పార్టీల నుంచి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పథకాలు దుర్వినియోగం కాకుండా కట్టడి చేయడంలో భాగమని భావిస్తున్నారు. మరో వైపు పొరుగు రాష్ట్రాల్లో తరుచూ ప్రభుత్వం, గవర్నర్ల మధ్య పేచీలు తలెత్తుతున్నందున ఈ తరహా ఘటనలకు ఆస్కారం లేకుండా కేంద్రం తగిన చర్యలు తీసుకోవడంలో భాగమై ఉండొచ్చంటున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రతిపక్ష టీడీపీ, బీజేపీ, జనసేన సహా అన్ని పార్టీలు వేలెత్తి చూపుతున్నాయి. కొందరు కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఈ క్రమంలో రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై కేంద్ర ప్రభుత్వం నిశితంగా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఏడాదిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గవర్నర్ కార్యాలయం స్పందించడం కీలకంగా చెప్పొచ్చు. నిజానికి బీజేపీయేతర రాష్ట్రాల్లో గవర్నర్లు చాలా యాక్టివ్ గా ఉంటారు. ఉదాహరణకు తెలంగాణను తీసుకుంటేనే .. అక్కడ ప్రభుత్వానికి, గవర్నర్ కు మధ్య ఉన్న వివాదం ఇంకా తేలలేదు. సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. కానీ ఏపీ ప్రభుత్వం కేంద్రంతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకుంది. అందుకే గత గవర్నర్ నుంచి ఎలాంటి సమస్యలూ రాలేదు. ప్రస్తుత గవర్నర్ నుంచి కూడా రావని అడిగిన సమాచారం ఇస్తే ఇబ్బందేమీ ఉండదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# బద్వేల్ లో ప్రభంజనంలా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం

**ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొన్న భారీగా వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు**

బద్వేలు బద్వేలులో శుక్రవారం ప్రభంజనముల జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు శ్రీకారం చుట్టారు బద్వేలు మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కదిలారు పట్టణంలోని బావ నారాయణ నగర్ అమ్మవారి శాల వీధి మరో రెండు వీధుల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి వెంట ఆయన మార్గంలో నాయకులు కార్యకర్తలు కదిలారు వెళ్లిన ప్రతిచోట వీరికి ప్రజల నుండి అపూర్వ స్వాగతం లభించింది ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు ప్రజలనుండి సానుకూల స్పందన లభించింది అర్హులైన వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని వారు ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు అందుతున్నాయని ప్రజలు చెప్పడంతో నాయకుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది దళారీ వ్యవస్థ లేకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ప్రజలతో అన్నారు గతంలో ఎప్పుడైనా ఇలా జరిగిందని ఆయన ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు ప్రజల సంతోషమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏకైక లక్ష్యం అని గోవింద్ రెడ్డి పేర్కొన్నారు ఈనెల ఏడో తేదీ నుండి ప్రారంభమైన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం 20 తేది వరకు సాగుతుందని తెలిపారు రాష్ట్ర భవిష్యత్తు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉందని ప్రజలు జగన్మోహన్ రెడ్డికి ఆశీస్సులు అందించాలని ఈ సందర్భంగా ప్రజలను గోవిందరెడ్డి కోరారు ఇంకా పలు విషయాల గురించి ఆయన మాట్లాడడమే కాకుండా ప్రజలు నుండి పలు విషయాలు తెలుసుకున్నారు జోరుగా సాగిన ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్లు రాచపూడి సాయి కృష్ణ గోపాల స్వామి బద్వేలు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కరెంట్ రమణారెడ్డి సివిల్ సప్లై డైరెక్టర్ సుందర రామిరెడ్డి సగర సంఘం చైర్మన్ రమణమ్మ వైకాపా నాయకులు సింగ సాని శివయ్య యద్దారెడ్డి వెంకటేశ్వర్లు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు గృహ సారధులు పాల్గొన్నారు

### ప్రధాని మోదీ కామెంట్స్‌తో డైలామాలో పడిన వైఎస్ జగన్.

న్యూ డిల్లీ/అమరావతి ఏప్రిల్ 7 ;ఆంధ్రప్రదేశ్ అంటే.. మరీ ముఖ్యంగా సీఎం వైఎస్ జగన్ అంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ఎంత ప్రేమో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. సమయం, సందర్భం వచ్చినప్పుడల్లా వైసీపీపైన బీజేపీ.. బీజేపీపైన వైసీపీ ఓ రేంజ్‌లో ప్రేమను ఒలకబోసుకుంటూ ఉంటారనే ఆరోపణలు కోకొల్లలుగా ఉన్నాయి. లోక్‌సభ, రాజ్యసభలో వైసీపీ ప్రవర్తించిన తీరును ప్రజలంతా చూసే ఉంటారు. ఇక వైఎస్ జగన్ సర్కార్‌కు ఎప్పుడు ఎలాంటి అవసరమొచ్చినా సరే నిమిషాల్లో అయిపోతూ ఉంటాయ్. ముఖ్యంగా అప్పులు విషయానికొస్తే.. అప్పు కావాలని జగన్ అడగడమే ఆలస్యం.. నిమిషాల్లోనే అప్పులు పుడుతున్నాయ్ అని వార్తా పత్రికలు, టీవీ ఛానెల్స్‌లో చాలా కథనాలు చూసే ఉంటాం. ఇదొక్కటే కాదు ఏపీలో ఏం జరిగినా ఆఖరికి శాంతి భద్రతలు క్షీణించినా కూడా కేంద్రం ఇసుమంత మాట అనదు. పోనీ ఇవన్నీ ప్రధాని మోదీకి తెలియకుండానే జరుగుతున్నాయా అంటే అబ్బే అదేమీ లేదే.. మరి అలాంటిది జగన్ ఉన్నప్పుడు ఒకలా.. లేనప్పుడు ఇంకోలా మోదీ ఎందుకు ప్రవర్తిస్తున్నట్లు..? ఇప్పుడిదే మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఏపీ ఆర్థిక పరిస్థితి అప్పుల కుప్పగా మారుతోందని ఆర్థిక నిపుణులు, రాజకీయ విశ్లేషకులు మొత్తుకుంటున్నారు. ఈ మధ్యనే పార్లమెంట్ సాక్షిగా ఏపీ అప్పులను కేంద్రం బయటిపెట్టింది. రిజర్వ్ బ్యాంకు నుంచి ఏపీ ప్రభుత్వం మరో రూ.958 కోట్లు అప్పు తెచ్చింది. 7.70 శాతం వడ్డీతో ఆరేళ్లకు బాండ్ల వేలం ద్వారా ఈ రుణం తీసుకుంది. ఇటీవల ఎఫ్ఆర్బీఎం) కింద నాలుగోసారి అప్పు తెచ్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వాస్తవానికి ఈ మధ్య తీసుకున్న అప్పుతో ఎఫ్ఆర్బీఎం కింద ఇచ్చిన అనుమతి మొత్తం పూర్తి అయిపోయింది. ఈ సంవత్సరంలో నాలుగుసార్లు ఇచ్చిన రుణం, నాబార్డు, లిక్కర్ బాండ్లతో కలుపుకొని మొత్తం రూ. 87,758 కోట్లను ఏపీ ప్రభుత్వం అప్పు చేసినట్టయ్యింది. 2019లో రూ.2,64,451 కోట్లు ఉండగా.. 2020లో రూ.3,07,671 కోట్లు, 2021లో రూ.3,53,021 కోట్లు, 2022 సవరించిన అంచనాల తర్వాత రూ.3,93,718 కోట్లు, 2023 బడ్జెట్ అంచనాల ప్రకారం ప్రస్తుత ఏపీ అప్పు రూ.4,42,442 కోట్లుగా ఉంది. సుమారు రూ.45 వేల కోట్ల అప్పులు చేస్తోందని పార్లమెంట్ వేదికగా పంకజ్ చౌదరి పూసగుచ్చినట్లుగా వివరాలు వెల్లడించారు.

# స్టీల్ ప్లాంట్ కు మద్దతుగా బీఆర్ఎస్ సభ

విశాఖపట్టణం, ఏప్రిల్ 7, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేటీఆర్ లేఖ రాయడం ఆషామాషీ కాదని .. వెనకు భారీ పొలిటికల్ స్కెచ్ ఉందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఆ స్కెచ్ ఏపీలోకి బీఆర్ఎస్ ఎంటర్ ?వడమే. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమానికి మద్దతు పేరుతో బీఆర్ఎస్ ఏపీలో సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. అందుకు సన్నాహకంగానే కేటీఆర్ లేఖ రాశారు. ఉద్యమకారులకు మద్దతు తెలియచేయాలని తోట చంద్రశేఖర్ ను ఆదేశించారని అంటున్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ అన్ని ప్రభుత్వరంగ సంస్థలను తన కార్పొరేట్ మిత్రులకు అప్పనంగా కట్టబెడుతోందని కేసీఆర్లు పలు వేదికలపై మండిపడ్డారు. ఎల్ఐసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం పాలు పంచుకుంది. ఇప్పుడు అదే ఉద్యమానికి మద్దతుగా విశాఖలో బహిరంగసభ నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభ తర్వాతే వైజాగ్‌లో లో పార్టీ బహిరంగ సభకు ప్లాన్ చేసినా.. తర్వాత ఆ ఊసు ఎత్తలేదు. కొంత మందిప పెద్ద నాయకుల్ని చేర్చుకోవాలనుకున్న ప్లాన్ సక్సెస్ కాలేదు. అదే? సమయంలో పవన్ కల్యాణ్ కు చెందిన జనసేన పార్టీతో చర్చలు కూడా ముందుకు సాగలేదు. ఈ కారణంగా మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించిన కేసీఆర్.. నాందేడ్ జిల్లాలో సభలు ఏర్పాటు చేశారు. ఇప్పుడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్ని అస్త్రంగా చేసుకొని ఏపీలో బీఆర్ఎస్ ప్రస్థానం షురూ చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లను ఏపీ పార్టీ చీఫ్ తోట చంద్రశేఖర్,ఇతర నేతలకు అప్పగించినట్టు తెలుస్తోంది. ఈ నెలలోనే కేసీఆర్ సభ ఉండే అవకాశముందని నేతలు చెప్తున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కార్మికులకు మద్దతుగా భారీ బహిరంగ సభ పెట్టి కార్మికులతో పాటు ఏపీ ప్రజల మద్దతు కూడగట్టాలనే ఆలోచనలో కేసీఆర్ఉన్నారని అంటున్నారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్గా మారిన తర్వాత కేసీఆర్ ఏపీపై ఫోకస్ పెట్టారు. పలువురు నాయకులను చేర్చుకోవాలని ప్రయత్నించినా ఎమ్మెల్యేలు, ఇతర లీడర్ల నుంచి రెస్పాన్స్ రాలేదు. ఏపీలో జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌తో బీఆర్ఎస్ కలిసి పనిచేయబోతోందనే ప్రచారం జరిగినా అదీ తేలిపోయింది. అందుకే నేరుగా సభ పెట్టి ఏపీలో అడుగు పెట్టాలనుకుంటున్నారు. అయితే బీఆర్ఎస్ రాజకీయాలపై స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల్లో అసంతృప్తి ఉందని.. వారి రాజకీయ ఎదుగుదల కోసం తమ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకుంటున్నారన్న అనుమానాలు ఉన్నాయని అంటున్నారు. అయితే తాము ఒక్క స్టీల్ ప్లాంట్ కే కాదని.. ప్రైవేటీకరణ చేస్తున్న ప్రతీ కేంద్ర ప్రభుత్వ సంస్థ కార్మికులకూ మద్దతిస్తున్నామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. దేవేగౌడ పార్టీ జేడీఎస్‌తో పొత్తు కన్ఫార్మ్ అయిందని, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీతో కలిసి పోటీ చేస్తామని కేసీఆర్ గతంలో సంకేతాలు ఇచ్చారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ఏపి, తెలంగాణ కర్ణాటక సరిహద్దు జిల్లాల్లో 50 స్థానాలు తగ్గకుండా గులాబీపార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. కర్ణాటకలోని మిగతా నియోజకవర్గాల్లో జేడీఎస్‌కు కారు పార్టీ మద్దతు ఇస్తుందని చెప్పుకున్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ అధికారిక ప్రకటన కార్యక్రమంలో కేసీఆర్ పార్టీ నేతలకు కర్ణాటకలో పోటీపై క్లారిటీ ఇచ్చారు. జేడీఎస్ అధినేత కుమార స్వామి సైతం మొదట్లో కేసీఆర్ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించారు. పిలిచినప్పుడల్లా వచ్చి కేసీఆర్‌కు సపోర్ట్ చేశారు. కానీ ఆ తర్వాత బిఆర్ఎస్‌తో కలిసి పనిచేసే విషయంలో కుమారస్వామి యూటర్న్ తీసుకున్నట్లు కనిపిస్తోంది. మొదట్లో కేసీఆర్ పిలిచిన ప్రతిచిన్న కార్యక్రమానికి అటెండ్ అయిన కుమారస్వామి ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు హ్యాండ్ ఇచ్చా?. దాంతో జేడీఎస్ సపోర్ట్‌తో కర్ణాటకలో అడుగు పెట్టాలని ఆశించిన బీఆర్ఎస్ బాస్ కేసీఆర్‌కు పరిస్థితులు కలిసి రావడం లేదన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు పోటీ సంగతి సరే.. కనీసం జేడీఎస్‌కు మద్దతుగా ప్రచారం గురించి కూడా కేసీఆర్ పట్టించుకోవడం లేదు.

# ఇంటింటికి సంక్షేమ పథకాలు తెలియచేయాలి

పాలకొల్లు వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి (7) నుండి 20వ తారీఖు వరకు వైసిపి పార్టీ శ్రేణులు వాలంటరీలు గృహసారదులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రతి ఇంటికి ప్రభుత్వం తరఫున సంక్షేమ పథకాలు అందినవా లేదా ప్రభుత్వం పై సానుకూలంగా ఉన్నారా ఇలా పలు ప్రశ్న లకు లబ్ధిదారులను అడిగి ఇంకా ఏమైనా రావలసినవి పెండింగ్ పనులు ఏమైనా ఉన్నాయని తెలుసుకుని వాటిని కూడా నమోదు చేసుకోవాలని ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మావుళ్ళమ్మ పేట లో జడ్పీ చైర్మన్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జ్ కవురు శ్రీనివాస్ ప్రారంభించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటి యాభై లక్షల కుటుంబాలను కలవటం అలాగే ఐదు కోట్ల జనాభాని కలుసుకునే కార్యక్రమం ఇది అని, 14 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గత ప్రభుత్వం కంటే వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు విధానం బాగుందా లేదా మేనిఫెస్టోలో పెట్టిన అంశాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయా అని ప్రజల నుండి నేరుగా తెలుసుకోవడం కోసమే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు

## వడదెబ్బ : వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వడదెబ్బ వలన సంభవించే మరణాలుడా: ప్రవీణ్ కుమార్

కర్నూల్ ఏప్రిల్ విబారే న్యూస్ ఎండ తీవ్రత వలన శరీర ఉష్ణోగ్రత పెరిగి మెదడు మీద ప్రభావం చూపడం వలన మెదడులోని ఉష్ణోగ్రత నియంత్రించే కేంద్రం ( హైపోతలామస్ ) దెబ్బతిని వడదెబ్బకు గురి అవుతారు, దీనినే సన్ స్ట్రోక్ అని అంటారు ఇది ప్రమాదకరం మరియు ప్రాణాంతకమువడదెబ్బ లక్షణాలు: అధిక జ్వరం తలనొప్పి,కండరాల నొప్పులు,చెమట పట్టకపోవడం,వాంతులు విరోచనాలు, కళ్ళు తిరగటం, మగత నిద్ర లేదా కలవరింతలు, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి వల్లవడదెబ్బకు ఎక్కువగా గురయ్యేవారు. చిన్నపిల్లలు ఐదు సంవత్సరాల లోపు వృద్ధులు 65 సంవత్సరాలు పైబడినటువంటివారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నటువంటి వారు అనగా షుగర్ హైపర్ టెన్షన్ కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నటువంటి వారు గర్భవతులు,స్మోకింగ్ మరియు ఆల్కహాల్ సేవించువారు వడదెబ్బకు ఎక్కువగా గురవుతుంటారు వడదెబ్బ కు గురి కాకుండా తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు : ఉదయం 10 నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు బయటకు రాకుండా ఉండడం, బయటకు వచ్చినప్పుడు తేలికగా ఉన్నటువంటి కాటన్ దుస్తులు ధరించటం కళ్ళకు సన్ గ్లాసెస్ ధరించటం, తలకు తెల్ల టోపీ, శరీరానికి సన్ స్క్రీన్ లోషన్ రాసుకోవాలి, బాడీ హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం అధిక శాతం లో నీరు త్రాగటం ఎలక్ట్రోలైట్స్ తీసుకోవటం, మజ్జిగ కాస్త ఉప్పు కలుపుకొని తీసుకోవటం,నిమ్మరసం తాగటం,మరీ ముఖ్యంగా రైతులు మరియు రైతు కూలీలు పై చెప్పిన విధముగా పలు జాగ్రత్తలు తీసుకోవాలి ఎవరైనా వడదెబ్బకు గురి అయినట్లు అనిపిస్తే గురైనటువంటి వారిని చల్లగా నీడ ఉన్న ప్రదేశానికి తీసుకొచ్చి వారి బట్టలని వదులుగా చేయాలి,శరీరాన్ని తడిగుడ్డతో తడపాలి అందుబాటులో ఉంటే నీళ్లు మరియు చక్కెర కలిపినటువంటి నిమ్మరసం త్రాగించాలి, వెంటనే ఆస్పత్రికి తరలించి వైద్యుల సూచనల మేరకు వైద్యం తీసుకోవాలి

## ఏపీయుడబ్ల్యుజె నంద్యాల జిల్లా మహాసభలకు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసానికి ఆహ్వానం

బనగానపల్లె ఏప్రిల్ 7 విభా రే న్యూస్ .....పట్టణంలో.ఈ నెల12న జరిగే ఎపియు డబ్ల్యూజే నంద్యాల జిల్లా యూనియన్ మహాసభలకు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని విశిష్ట అతిథిగా రావాలని నంద్యాల యూనియన్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి ఆహ్వానపత్రికను అందచేశారు.ఎపియుడబ్ల్యూజే నంద్యాల జిల్లా యూనియన్ నాయకులు శ్యాంసుందర్ లాల్ , మధుబాబు, చలంబాబు, ఉస్మాన్ బాషా, సూర్య బాషా, బనగానపల్లె నియోజకవర్గ యూనియన్ నాయకులు వార్త అర్ సి నియోజక ఇంచార్జ్ యస్ రామదాసురెడ్డి,99 టీవీ మదార్, సాక్షి టీవీ జాకీర్ హుస్సేన్, ప్రిలన్స్ రాజశేఖర్, సి వి అర్ నారాయణ ,విశాలాంధ్ర హరికృష్ణ రెడ్డి, హెచ్ ఎమ్ టీవీ రమణ, స్మరణ న్యూస్ కిరణ్, ప్రైమ్ 9 బాషా,వార్త రూరల్ సుబ్బయ్య,నేను సైతం మధు, తెలుగు ప్రభ మహబూబ్ బాషా,స్వాతి కిరణం సాగర్, స్వతంత్రఛానల్బాష,అంకురంనాగేంద్రప్రసాద్,యుట్యూబ్ ఛానల్ మదన్ ,డి జె ఛానల్ జానకిరామ్ పరమేశ్వర రెడ్డి,విశ్వనాథ రెడ్డి,సూర్య రాజేష్ వెంకటేశ్వరరెడ్డి సయ్యద్ లు పాల్గొన్నారు

## ఫ్యామిలీ ఫిజిషియన్ విధానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కలెక్టర్

కాకినాడ ,గ్రామస్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ఫ్యామిలీ ఫిజీషియన్(కుటుంబ డాక్టర్) విధానాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ విధానం ద్వారా ఇంటి వద్దే వైద్య సేవలు అందుకోవచ్చని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా తెలిపారు.జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా.. కాకినాడ గ్రామీణ నియోజకవర్గం శాసనసభ్యులు కురసాల కన్నబాబుతో కలిసి కాకినాడ గ్రామీణ మండలం, వాకలపూడి సచివాలయం-3 పరిధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు(పీహెచ్సీ) విలేజ్ క్లినిక్లను అనుసంధానం చేసి గ్రామస్థాయిలో ప్రతి కుటుంబం ఆరోగ్య పరిస్థితిలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇదివరకు పీహెచ్సీల్లో ఒక వైద్యాధికారి మాత్రమే అందుబాటులో ఉండేవారని, ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా జిల్లాలో ఉన్న 40 పీహెచ్సీల్లో రెండో వైద్యాధికారిగా 87 మంది డాక్టర్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని కలెక్టరు తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ద్వారా రెండో వైద్యాధికారి తమ షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు ఒక గ్రామంలో 104 వాహనంతో సచివాలయం దగ్గరలో ఉన్న విలేజ్ క్లినిక్ వద్ద మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇలా ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ వైద్య క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. ఈ వైద్య క్యాంపు అనంతరం గ్రామంలో ఉన్న పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను తప్పనిసరిగా వైద్యాధికారి సందర్శించాలన్నారు. 104 వాహనంలో 75 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అదేవిధంగా 14 రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించడంతో పాటు వివిధ వైద్య పరీక్షల నిర్వహణకు అవసరమైన 30 రకాల యంత్ర పరికరాలు అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంలో భాగంగా జిల్లాలో గత అక్టోబర్ నెలలో పైలెట్ ప్రాజెక్టు కింద సుమారుగా 1.35 లక్షల మందికి వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ నూతన విధానంకి సంబంధించి ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి శిక్షణ పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం, వ్యక్తి యొక్క ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన పూర్తి వివరాలు వైద్య అధికారి వద్ద ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టరు కృతికా శుక్లా సూచించారు. శాసనసభ్యులు కురసాల కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి కుటుంబానికి వైద్యుడిని అందుబాటులో ఉంచడంతోపాటు ఇంటి వద్దే వైద్య సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు రాష్ట్రవ్యాప్తంగా ఫ్యామిలీ ఫిజీషియన్ విధానానికి శ్రీకారం చుడడం జరిగిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ప్రారంభించిన నాటి నుంచి వైద్య విద్య రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి, అనేకమైన సంస్కరణలు తీసుకువచ్చారని ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో వైద్యశాలను బలోపేతం చేసేందుకు పెద్ద ఎత్తున వైఎస్సార్ విలేజ్ క్లినిక్లు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ నూతన విధానంపై ప్రజలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించేందుకు వైద్య అధికారులు ప్రత్యేక కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం నూతన 104 వాహనాన్ని కలెక్టరు, ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఆర్. రమేష్, డీఎల్డీవో పీ.నారాయణ మూర్తి, వైద్య సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఇద్దరు అరెస్టు

ఏలూరు ఏలూరు జిల్లా నూజివీడు రూరల్ సర్కిల్ పరిధిలోని బొద్దనపల్లి మామి డితోటలో జరిగిన హత్య కేసులో నింది తులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు విలేకర్ల సమావేశం నిర్వ హించి వివరాలు వెల్లడించారు. నూజివీడు డిఎస్పి ఎ.అశోక్కుమా ర్గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... మైలవరానికి చెందిన నాగమణి నాలు గేళ్ల క్రితం భర్తతో విడిపోయి ఆగిరిపల్లి మండలం సీతారామపురానికి చెందిన పాలకుర్తి గోపితో సహజీవనం చేస్తుంది.ఈ క్రమంలో బొద్దనపల్లికి చెందిన కోటేశ్వరరావుతో నాగమణి వివాహేతర సంబంధం కొనసాగిస్తుంది. వీరిద్దరి మధ్య గొడవలు రావడంతో నాగమణి తిరిగి గోపి దగ్గరికి వెళ్లిపోవాలను కుం ది. ఇందుకు కోటేశ్వరరావు ఒప్పుకోక పోవడంతో గోపి, నాగమణి పథకం ప్రకారం ఐదో తేదీ అర్ధరాత్రి మామిడి తోటలో పాకలో నిద్రిస్తున్న కోటేశ్వర రావుపై గొడ్డలితో దాడి చేశారు. దీంతో కోటేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్పి ఆదేశాల మేరకు డిఎస్పి పర్యవేక్షణలో రూరల్ సిఐ ఆర్.అంకబాబు ఆధ్వర్యంలో ఆగిరి పల్లి ఎస్ఐ చంటిబాబు తన సిబ్బంది తో కలిసి నూజివీడు మండలం చెక్పో స్ట్ వద్ద నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులను రిమాండ్కు తరలించ నున్నట్లు డిఎస్పి తెలిపారు.

## వేంపల్లిలో రెండు అంబులెన్స్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే

మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో క్షేత్రస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టారని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ భాషా తెలియజేశారు. నేడు మదనపల్లె రూరల్ మండలం వేంపల్లిలో రెండు 104 అంబులెన్స్ లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మి, జఖఊఅ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుపమ, ఖఊఅ డాక్టర్ శ్వేత, అంబులెన్స్ ఏడిఎం ప్రవీణ్, వైస్ ఎంపిపిలు డిష్ రమణ, నందినీతాజ్, సర్పంచులు ఆదెమ్మ, శరత్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో ఉన్న క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు, గర్భవతులకు వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ప్రారంభం

### చేనేత కార్మికుల ను కలిసిన ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి

ఎమ్మిగనూరు, .. విబారే న్యూస్..రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఎమ్మిగనూరు పట్టణ పరిధి లోని 3వ వార్డ్ లో శుక్రవారం ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ప్రారంభించారు. చేనేత కుటుంబ సభ్యుల ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు, ప్రజల సమస్యలును అడిగి తెలుసుకున్నారు.ఆయన ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కోసం వివరించారు. జగనన్న ప్రభుత్వం ఎలా ఉంది ఏ విధంగా పరిపాలన ఉంది జగనన్నకు మీారందరూ మద్దతుగా ఉంటూ ప్రతి ఒక్కరు జగన్నను ఆశీర్వదించాలి. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు నేరుగా ప్రజల వద్దకే ప్రజల వద్దకే మంచి పరిపాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి , ప్రజలు మాటలలో జగనన్న కు ఎప్పుడు ప్రజలు రూణపడి వుంటారు అనే లక్ష్యంతో ప్రజలువున్నారు. ఇలాంటి మంచి పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి ప్రజలు ఎప్పుడూ వదులుకోరు అని చెప్పుతున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ ఆహ్మద్, బుట్టారంగయ్య, రియాజ్ ఆహ్మద్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ బంగి శ్రీరామ్, వైసిపి వార్డు ఇన్ చార్జ్ వాల్మీకి వినయ్ కుమార్, కౌన్సిలర్ శివ ప్రసాద్, మన్సూర్ బాషా, కన్వీనర్లు, గృహసారథులు, పాల్గొన్నారు.

## అక్కడ సెల్ఫీ తీసుకునే దమ్ము ఉందా: చంద్రబాబుకు మంత్రి కాకాణి సవాల్

నెల్లూరు: రాష్ట్రానికి పట్టిన శని చంద్రబాబు అని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. వాలంటీర్ వ్యవస్థపై బాబు విషయం చిమ్ముతున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బాధ్యత వాలంటీర్లది కాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు నెల్లూరుకు వచ్చారంటేనే ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. నెల్లూరు జిల్లాకు చంద్రబాబు ఒరగబెట్టింది ఏమీ లేదని దుయ్యబట్టారు. కమీాషన్ల



కోసమే టిడ్కో ఇళ్ల నిర్మించారని.. సిగ్గులేకుండా టిడ్కో ఇళ్ల వద్ద నిలబడి బాబు సెల్ఫీ దిగారని ధ్వజమెత్తారు. సంగం, నెల్లూరు బ్యారేజీల వద్దకు వెళ్లి సెల్ఫీ తీసుకునే దమ్ము ఉందా? అని ప్రశ్నించారు.ఈ మేరకు శుక్రవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ. 'దరిద్రం, కరువులకు చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్. చంద్రబాబు రాష్ట్రానికి దరిద్రం అని సొంత మామే చెప్పారు. పంచాయితీ, కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ తోక ముడిచి వెళ్ళిపోయింది. స్థానిక సంస్థల ఎన్నికల గురించి మాట్లాడే నైతిక హక్కు బాబుకు లేదు. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లో అభ్యర్థులను నిలబెడతానని చెప్పే ధైర్యం ఆయనకు ఉందా?పార్టీని నడపలేని చంద్రబాబు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు. ప్రజలందరూ తన పక్కనే ఉన్నారని చెప్పిన చంద్రబాబు 23 సీట్లకే ఎందుకు పరిమితం అయ్యారు? చివరికి కొడుకును కూడా గెలిపించుకొలేకపోయారు. రౌడీయిజం గురించి ఆయన మాట్లాడటం హాస్యాస్పదం.

## వెంకీ అట్లూరి.. మరో ప్రాజెక్ట్ ఫిక్స్!

ఈ మధ్యనే వాథి అనే సినిమాతో మంచి హిట్ అందుకున్నాడు వెంకీ అట్లూరి. అదే సినిమాని తెలుగులో సార్ పేరుతో రిలీజ్ చేయగా తెలుగులో కూడా మంచి హిట్ గా నిలిచింది. తెలుగు తమిళ భాషల్లో ఏక కాలంలో ఈ సినిమాని రూపొందించగా... రెండు భాషల్లోనూ మంచి హిట్ గా నిలిచింది. ధనుష్ హీరో గా సంయుక్త మీనన్ హీరోయిన్ గా తెరకెక్కిన ఈ సినిమాతో వెంకీ అట్లూరి మంచి హిట్టు అందుకున్నాడు.అయితే ఈ సినిమా తర్వాత వెంకీ



అట్లూరి ఎలాంటి సినిమా చేయబోతున్నాడు అనే విషయం మీాద ఇప్పటివరకు క్లారిటీ లేదు. కానీ ఈరోజు ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయన తరువాత సినిమా మీాద క్లారిటీ ఇచ్చేసింది సితార ఎంటర్టైన్మెంట్ సంస్థ. గతంలో సినిమాకి నిర్మాణం వహించిన సంస్థ తమ 24వ ప్రొడక్షన్ వెంకీ దర్శకత్వంలోనే ఉండబోతుందనే విషయం క్లారిటీ ఇచ్చేసింది.అయితే ఈ సినిమాలో హీరో ఎవరు హీరోయిన్ ఎవరు మిగతా నటీ నటులు ఎవరు అనే విషయం మీాద క్లారిటీ లేకపోయినా వెంకీ అట్లూరి పుట్టినరోజుని మరింత స్పెషల్ గా మార్చేందుకు ఇలా ప్రాజెక్ట్ అయితే అనౌన్స్ చేసేసారు. నిజానికి సితార ఎంటర్టైన్మెంట్ సంస్థ నిర్మాతలుగా నాగవంశీ చినబాబు వ్యవహరిస్తున్న అనాధికార నిర్మాతగా త్రివిక్రమ్ వ్యవహరిస్తుంటారు అనే చర్చ జరుగుతూ ఉంటుంది. ఎందుకంటే సితార ఎంటర్టైన్మెంట్ సంస్థ నుంచి కానీ హారిక హాసిని సంస్థ నుంచి కానీ ఎలాంటి ప్రాజెక్ట్ పైన అవ్వాలన్నా త్రివిక్రమ్ అనుమతి తప్పనిసరి.ఒకప్పుడు ఎలా నడిచిందో తెలియదు కానీ ఇప్పుడు ఏకంగా ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ అనే పేరుతో ఒక బ్యానర్ కూడా ఏర్పాటు చేసి త్రివిక్రమ్ తన భార్యను నిర్మాతగా రంగంలోకి దింపారు. ప్రస్తుతానికి ఆమె సితార ఎంటర్టైన్మెంట్స్ హారిక హాసిని సంస్థలతో కలిసి కొన్ని సినిమాల నిర్మాణంలో భాగస్వామిగా వ్యవహరిస్తున్నారు. మొత్తం మీాద ఇదే బ్యానర్ లో వెంకీ అట్లూరి రెండవ సినిమా అవకాశం కూడా దక్కించుకోవడం ఇప్పుడు టాలీవుడ్ వర్గాల్లో చర్చ అవుతుంది.

## 100 కోట్ల దసరా.. నాని నెంబర్ వన్ రికార్డ్

నాని హీరోగా ఎంట్రీ ఇచ్చి దాదాపు 15 ఏళ్లు అవుతోంది. పక్కింటి అబ్బాయిలా కనిపిస్తూ... సరదా సరదాగా ఉండే నానికి ముందు నుంచి మాస్ ఇమేజ్ దక్కలేదు. ఫ్యామిలీ ఆడియన్స్ సపోర్ట్ ఉన్నా.. మాస్ ఆడియన్స్ సపోర్ట్ లేకుండా కోట్ల కొద్ది కలెక్షన్లు రావడం అనేది అంత ఈజీ విషయం కాదు. అయితే



ఎట్టకేలకు ఆయన దసరా అనే సినిమాతో మాస్ ఆడియన్స్ ని కూడా తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేశాడు.నాని హీరోగా రూపొందిన దసరా సినిమా శ్రీరామనవమి సందర్భంగా విడుదలై మిక్స్ టాక్ తెచ్చుకుంది. నిజానికి ఈ సినిమా తెలుగు సహా తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో ఏకకాలంలో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ అయింది.అయితే తెలుగులో ఈ సినిమా విషయంలో వసూళ్ల వర్షం కురుస్తున్నా... ఇతర భాషల్లో చెప్పుకోదగ్గ కలెక్షన్స్ అయితే లేవు. నిజానికి సినిమా హీరోలన్న తర్వాత మాస్ ఇమేజ్ వారిని నిలబెడుతుంది.నానికి ఇప్పటి వరకు ఫ్యామిలీ హీరో లవ్ స్టోరీలు బాగా చేస్తాడన్న పేరు ఉన్నా ఇప్పుడు మాస్ హీరో అయ్యేందుకు అవకాశం వచ్చింది. దాదాపు 15 ఏళ్ల నాని కెరియర్ లోనే భారీ కలెక్షన్లు సాధించిన సినిమాగా దసరా నిలిచింది.అంతేకాదు ఆరు రోజుల వ్యవధిలోనే ఈ సినిమా దాదాపుగా 100 కోట్ల గ్రాస్ కలెక్షన్లు కలెక్ట్ చేసింది. ఇదే విషయాన్ని సినిమా నిర్మాణ సంస్థ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ అధికారికంగా ప్రకటించింది. యంగ్ హీరోలలో ముఖ్యంగా టైర్ 2 హీరోలలో ఈ ఫీట్ సాధించిన హీరోగా నాని ఇప్పుడు కొత్త రికార్డు సృష్టించాడు. ఇక దసరా సినిమాలో ధరణి పాత్రలో నాని కనిపించగా ఆయన సరసన వెన్నెల అనే పాత్రలో కీర్తి సురేష్ సూరి అనే పాత్రలో కన్నడ హీరో దీక్షిత్ శెట్టి నటించగా ఇతర కీలక పాత్రలలో షైన్ టామ్ చాకో సముద్రఖని వంటి వారు కనిపించారు. దసరాని సుకుమార్ శిష్యుడు శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేశాడు.

## మహేష్.. గౌతమ్ సూపర్ ఫోజ్

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం సమ్మర్ వెకేషన్ లో ఉన్న విషయం తెల్సిందే. ఈ సందర్భంగా నమ్రత మరియు ఆయన అభిమానులు షేర్ చేస్తున్న ఫొటోలు మరియు వీడియోలు వైరల్ అవుతున్నాయి. మహేష్ బాబు న్యూ లుక్ కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. డిఫరెంట్ ఎయిర్ స్టైల్ తో పాటు స్టైలిష్



ఔట్ ఫిట్ తో మహేష్ బాబు ఆకట్టుకుంటున్నాడు.తాజాగా తనయుడు గౌతమ్ కృష్ణ తో మహేష్ బాబు ఉన్న ఫొటో ను సోషల్ మీడియా వైరల్ అవుతోంది. ఈ మధ్య కాలంలో తనయుడితో ఉన్న ఫొటోలు బయటకు రాలేదు. తాజాగా తండ్రి కొడుకులు ఉన్న ఫొటోలు బయటకు రావడంతో వైరల్ అవుతున్నాయి.విదేశాల్లో హాలీడే ట్రిప్ ను ఎంజాయ్ చేస్తున్న మహేష్ బాబు త్వరలోనే తిరిగి త్రివిక్రమ్ సినిమా షూట్ లో జాయిన్ అవ్వబోతున్నాడు అంటూ సమాచారం అందుతోంది. మహేష్ బాబు.. త్రివిక్రమ్ కాంబో మూవీ షూటింగ్ కార్యక్రమాలు చకచక పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఆ వెంటనే రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు మూవీ పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయి.సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా మహేష్ బాబు హాలీడేస్ ను తన కుటుంబ సభ్యులతో గడుపుతూ ఎంజాయ్ చేస్తూ ఉంటారు. సాధ్యం అయినంత ఎక్కువ సమయం ను ఫ్యామిలీకి కేటాయించే స్టార్ హీరోల్లో మహేష్ బాబు ముందు ఉంటారు అనడంలో సందేహం లేదు. తనయుడు గౌతమ్ తో తీసుకున్న ఈ ఫొటో ప్రస్తుతం సూపర్ అంటూ ఫ్యాన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు.

## గిల్, రాహుల్ కాదు.. అతడే టీమిండియా కెప్టెన్ అవుతాడు! జట్టులో ప్లేసే దిక్కు లేదు



ఐపీఎల్-2023లో టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్, రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ అదరగొడుతున్నాడు. ఎస్ఆర్హెచ్తో జరిగిన తొలి మ్యాచ్లో హాఫ్ సెంచరీతో చెలరేగిన సంజూ..బుధవారం పంజాబ్తో జరిగిన మ్యాచ్లో 42 పరుగులతో రాణించాడు. అయితే అద్భుతమైన ఫామ్లో ఉన్న శాంసన్కు భారత జట్టులో తగినన్ని అవకాశాలు ఇవ్వాలని మరోసారి పెద్ద ఎత్తున డిమాండ్లు వినిపిస్తున్నాయి.ఈ క్యాష్ రిచ్ లీగ్లో దుమ్ము రేపుతున్న శాంసన్.. తన బ్యాటింగ్, కెప్టెన్సీ స్కిల్స్తో దక్షిణాఫ్రికా లెజెండ్ డివిలియర్స్ను అకట్టుకున్నాడు. ఏదో ఒక రోజున భారత జట్టుకు సంజూ కచ్చితంగా నాయకత్వం వహిస్తాడని డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు. క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా సంజూ చాలా కూల్గా ఉంటాడని ఏబీడీ కొనియాడాడు."సంజు శాంసన్ ఒక అద్భుతమైన ఆటగాడు. అతడి కెప్టెన్సీ కూడా చాలా బాగుంది. అతడు ఫీల్డ్లో చాలా ప్రశాంతంగా ఉంటాడు. అటువంటి కెప్టెన్లు చాలా అరుదుగా ఉంటారు. ఒక నాయకుడిగా వ్యూహాలు రచించడంలో కూడా అతడు ముందంజలో ఉంటాడు. జోస్ బట్లర్ వంటి వరల్డ్ క్లాస్ క్రికెటర్లతో డ్రెస్సింగ్ రూంను షేర్ చేసుకోవడంతో సంజూ ఇంకా మెరుగుపడతాడని నేను భావిస్తున్నాను.బట్లర్ వంటి కెప్టెన్, ఆటగాడు సంజూకు దొరకడం అతడి అదృష్టం. బట్లర్ నుంచి అతడు చాలా విషయాలు నేర్చుకుంటాడు. శాంసన్ రాబోయే రోజుల్లో కచ్చితంగా ఏదో ఒక ఫార్మాట్లో టీమిండియాకు నాయకత్వం వహిస్తాడు. అతడికి భారత జట్టును నడిపించడానికి ఉండాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయి.సంజూకు రెగ్యూలర్గా ఛాన్స్లు ఇస్తే క్రికెట్ ప్రపంచాన్నే జయిస్తాడు" అని జియో సినిమాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో డివిలియర్స్ పేర్కొన్నాడు. కాగా భారత జట్టులో శుబ్మన్ గిల్, పంత్, శ్రేయస్ అయ్యర్ వంటి ఫ్యూచర్ స్టార్లు ఉన్నప్పటికీ.. శాంసన్ కెప్టెన్ అవుతాడని ఏబీడీ జోస్యం చెప్పడం అందరనీ ఆశ్చర్యపరుస్తోంది. ఎందుకంటే ప్రస్తుతం జట్టులో సంజూకు చోటు దక్కడమే చాలా కష్టంగా మారింది. అటువంటిది టీమిండియా కెప్టెన్ అంటే కష్టమనే చెప్పుకోవాలి.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190